


www.aksharamtelugudaily.com

# అక్షరం


సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 27 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 94 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత



# మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి



**యువతను ఆరోగ్యంగా ఉజ్వల భవిష్యత దిశగా నడిపించాలి**

**డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి**

**అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సిఎం పిలుపు**



**హైదరాబాద్,జూన్ 26:** మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు.

డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ నటులు రామ్ చరణ్, విజయ దేవరకొండ , నిర్మాత దిల్ రాజ్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చేవెళ్ల బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి




## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త

**-రూ.180.38 కోట్ల మెడికల్ రియంబర్స్‌మెంట్ విడుదల**

**-దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట**

హైదరాబాద్,జూన్26: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌గా ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసింది. మొత్తంగా రూ.180.38 కోట్ల బిల్లులు విడుదల చేయడం ద్వారా దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊపిరి పీల్చుకునే అవకాశం లభించింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల



## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

**దేశంలో ప్రజాస్వామ్యం అత్యుతన్నదమైనది**

**భారత సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ వ్యాఖ్య**

ముంబై,జూన్ 26: భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి. కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నతమైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయపడ్డారు. ' చాలామంది పార్లమెంట్ అత్యున్నతమైందని అంటారు. కానీ, నా ఉద్దేశంలో భారత రాజ్యాంగమే అత్యంత ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలోని మిగిలిన మూడు విభాగాలు దానికిందే పనిచేస్తాయి. మనం విధులు నిర్వహిస్తున్నామని న్యాయమూర్తులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి.



## బిసి రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలదే

**స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి**

**బిజెపి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్**



## తేజేశ్వర్ హత్యలో సంచలన విషయాలు

**కదలికలు కనిపెట్టేందుకు బైకుకు జిపిఎస్ అమరిక**

**వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నదానే హత్య**

**వివరాలు వెల్లడించిన గద్వాల ఎస్పీ**





## నగరంలో ఆషాడ బోనాల సందడి



# మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి

పలు రకాల స్టాళ్లను పరిశీలించారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని ఎఫ్‌డీసీ ఛైర్మన్, సినీ నిర్మాత దిల్‌రాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్యే మలయాళ చిత్ర పరిశ్రమలో ఓ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధరణ అయితే, ఇండస్ట్రీ నుంచి బహిష్కరిస్తారు. అలాగే తెలంగాణ ఎఫ్‌డీసీ, తెలుగు చిత్ర పరిశ్రమ తరఫున కోరుకునేది ఒక్కటే. అలాంటిది ఇక్కడ జరిగిందని తెలిస్తే, వారిని ఇండస్ట్రీలో అడుగు పెట్టకుండా నిషేధించాలి. అప్పుడే సమాజానికి సందేశం వెళ్తుంది. ఎఫ్‌డీసీ తరఫున చిత్ర పరిశ్రమ పెద్దలతో మాట్లాడి తెలుగు సినిమాలోనూ పాటించేలా చేస్తాం. ఇది మన కర్తవ్యం. డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి మనమంతా ప్రతిజ్ఞ చేయాలి‘ అని దిల్‌రాజు అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. ‘నేనో చిన్న ప్రపంచంలో బతుకుతా. బయట ఏం జరుగుతుందో పెద్దగా తెలియదు. నేను విశాఖ పోర్ట్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ గురించి బైట్ ఇవ్వమని ఓ పోలీస్ ఆఫీసర్ అడిగారు. గౌరవం కొద్దీ ఇచ్చాను. కానీ, ఇప్పుడు ఇంటర్నేషనల్ డే ఉందని తెలిసిన తర్వాత కొంతమంది పోలీస్ ఆఫీసర్‌లను కలిశా. వారు చెప్పిన విషయాలు విని, కచ్చితంగా దీనిపై మాట్లాడాలనిపించింది. దీనిని ఒక బాధ్యతగా తీసుకుంటున్నా. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం అవసరం లేదు. యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే చాలు. కొన్ని దేశాలు యువతకు మత్తు అలవాటు చేసి దేశ భవిష్యత్‌ను నాశనం చేయాలని అనుకుంటున్నారు. డ్రగ్స్ మన జీవితాల్ని నాశనం చేస్తాయి. ఒక్కసారి వాటికి అలవాటు పడితే కోలుకోవడం చాలా కష్టం. మీ స్నేహితులు డ్రగ్స్ అలవాటు చేస్తే వారికి దూరంగా ఉండాలి. మనమంతా ఆరోగ్యంగా ఉండాలి. వ్యాయామం చేయాలి. మన తల్లిదండ్రులు గౌరవంగా ఉండేలా చూడాలి. విజయం, డబ్బు, గౌరవం లేని పని చేయటం అనవసరం‘అని చెప్పుకొచ్చారు. అనంతరం రామ్‌చరణ్ మాట్లాడుతూ.. ‘మీ వయసులో ఉన్నప్పుడు అవగాహన కార్యక్రమాలకు స్కూల్ తరఫున వెళ్లేవాడిని. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు. గతంలో కొన్ని స్కూల్స్ బయట డ్రగ్స్ అమ్ముతున్నారని తెలిసి బాధేసింది. అప్పుడు నేను తండ్రిని కాదు. ఇప్పుడు నేనూ ఒక తండ్రిని. ఒక విజయవంతమైన సినిమా చేసినప్పుడు ఎంతో గర్వంగా ఉంటుంది. పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే గొప్పగా ఉంటుంది. స్నేహితులతో కలిసి సాయంత్రం ఆడుతుంటే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. రోజూ వ్యాయామం చేస్తూ నచ్చిన పని చేసుకుంటూ, కుటుంబంతో హ్యాపీగా ఉండండి. మన కుటుంబంతో మొదలు పెట్టి స్కూల్, సమాజం బాగుచేసుకుందాం. ఈ విషయంలో పోలీస్‌శాఖ కృషిని ప్రశంసిస్తున్నా. ప్రతి ఒక్కరూ ఒక్కో సైనికుడిలా మారదాం.. డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం‘ అని అన్నారు.

## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త

అమలు కొనసాగుతుండగానే, ఉద్యోగుల ఆరోగ్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను ప్రాధాన్యతతో పరిష్కరించారు. 2023 మార్చి 4 నుండి 2025 జూన్ 20 వరకు పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను
సమగ్రంగా పరిశీలించి ఈ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు, పింఛన్ హక్కుదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించాయి. ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్య ప్రతిబింబించిందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం మారిన సందర్భాల్లో ఈ విధంగా వెంటనే స్పందించిన ఉదాహరణలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సానుకూల చర్యలు కూడా ఆశించదగిన వాతావరణం ఏర్పడిందని ఉద్యోగులు, పింఛనర్లు తెలిపారు. బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులనూ క్లియర్ చేసినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ భారీఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులకూ ప్రాధాన్యత ఇస్తూ ఈ బకాయి నిధులు విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క సోదాహరణగా విపులీకరించారు. కాగా, పెండింగ్ బకాయిలు విడుదల చేయడంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు స్పందించారు. బోనాల వేళ శుభవార్త చెప్పారంటూ వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బిసి రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలదే

హైదరాబాద్,జూన్ 26: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీ లోపు జరపాలంటూ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో బీజేపీ కార్యాలయంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలు నిర్వహించడం, బీసీ రిజర్వేషన్లు పెంపుపై రాష్ట్ర ప్రభుత్వాలకే హక్కు ఉందని స్పష్టం చేశారు. సందర్భాన్ని బట్టి 50 శాతం పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటి పెంపులో 50 శాతం సీలింగ్‌కు అడ్డు లేదన్నారు. ఆ క్రమంలో రాజ్యాంగపరమైన అవరోధాలు సైతం లేవని తెలిపారు. త్వరగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి.. ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు అన్ని పార్టీలు ఓకే చెప్పాయని గుర్తు చేశారు. ఈ అంశాన్ని కేంద్రంపైకి నెట్టాల్సిన అవసరం అయితే లేదన్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. సర్పంచ్‌లతోపాటు.. అన్ని ఎన్నికలకు ఇది అప్లై అవుతాయన్నారు. తెలంగాణ జాగృతి నేత, ఎమ్మెల్సీ కవిత ఇటీవల తనను కలిసి.. కొన్ని సలహాలు అడిగిందన్నారు. ఆ క్రమంలో తాను బీసీల కోసం కొట్లాడుతున్నానని చెప్పిందని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ అంశంపై కొట్లాడాల్సింది కేంద్రంతో కాదని.. రాష్ట్ర ప్రభుత్వంతో అని ఆమెకు తాను వివరించానని చెప్పారు. ప్రజా భరోసా కార్యక్రమంలో ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం అధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చారన్నారు. ÷ఖజు చెల్లింపు పెండింగ్‌లో ఉండడం వల్ల విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని చెప్పారు. ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించక పోవడంతో క్లాసులు ఎగ్గొట్టి మరీ విద్యార్థులు ఆందోళనకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రెండు, మూడు విడతలుగా బకాయిలు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. సొంత భవనాలు లేని ప్రాంతాల్లో కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. స్టడీ సర్కిల్‌లో విద్యా ప్రమాణాలు సైతం పెంచాలని ప్రభుత్వానికి ఎంపీ కృష్ణయ్య డిమాండ్ చేశారు.ఎ

## విభజన చట్టం మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు

### పదేళ్లయినా నేటికీ అమలు కాని నిర్ణయం
### జనాభా లెక్కల తరవాతే డీలిమిటేషన్ ఛాన్స్

న్యూఢిల్లీ,జూన్26: ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి.ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. దీనిపైనా చంద్రబాబు ఒత్తిడి చేసే అవకాశం లేకపోలేదు. అయితే జనాభా గణన జరిగే వరకు వేచి చూస్తారని అంటున్నారు. జనభా లెక్కలు తేలాక ఎలాంటూ డీ లిమిటేషన్ జరగవచ్చని అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు
కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా
నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

## అర్బన్ ఫారెస్టుల అభివృద్ధికి కృషి

### పచ్చదనం కోసం ప్రత్యేక కార్యాచరణ

హైదరాబాద్,జూన్26: హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌లను అభివృద్ధి చేస్తున్నారు. పచ్చదనంలో భాగంగా పార్కులకు మహర్దశ కలుగనుంది. హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ పార్కులు గా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. నగరం చుట్టూ వివిధ ప్రాంతాల్లో 189 అర్బన్ ఫారెస్ట్ బ్లాక్ లు ఉండగా, 45 బ్లాక్ లను పార్కులుగా అభివృద్ధి చేస్తున్నామని, వీటిలో 17 పార్కులు పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. దశల వారీగా వీటిని అభివృద్ధి చేస్తామంటున్నారు. అర్బన్ ఫారెస్ట్?పార్కులను అభివృద్ధి చేయడం వల్ల ప్రజలకు విహార కేంద్రాలుగా ఉపయోగపడతాయని, ఫ్యామిలీతో వెళ్లి గడపడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే నగరంలో పచ్చదనం పెంచడంపై హెచ్‌ఎండీఏ దృష్టి పెట్టింది. ముఖ్యంగా ఔటర్ రింగ్‌రోడ్, నేషనల్‌హైవేస్, ట్రిపుల్‌ఆర్‌వరకు ఆయా ప్రాంతాల్లో పచ్చదనాన్ని విస్తరించేందుకు ప్రణాలిక సిద్ధం చేసింది. త్వరలో నిర్వహించనున్న వనమహోత్సవంలో భాగంగా 4.5 కోట్ల మొక్కలు నాటాలని అర్బన్ ఫారెస్టీ ఆఫీసర్లు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గతేడాది వనమహోత్సవం కింద 6.8 కోట్ల మొక్కలు నాటామని, ఇది మంచి ఫలితాలు ఇవ్వడంతో ఈసారి 4.5 కోట్ల మొక్కలు నాటాలని నిర్ణయించినట్టు చెబుతున్నారు. వన మహోత్సవం కోసం 42 హెచ్‌ఎండీఏ నర్సరీల్లో వివిధ రకాలకు చెందిన 5 కోట్ల మొక్కలు పెంచుతున్నట్టు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు పంపిణీ కార్యక్రమాల్లో బల్దియా, టీజీఐఐసీ, ఎఫ్డీసీ, మెట్రోరైల్ వంటి సంస్థలను భాగస్వామ్యం చేయనుంది. వన మహోత్సవం కోసం కోర్ అర్బన్ ఏరియాలతో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రతి సంవత్సరం 5 నుంచి 6 కోట్ల మొక్కలను పెంచుతున్నట్టు హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్టీ అధికారులు స్పష్టం చేశారు. ఇందులో స్థానిక జాతులతో పాటు, వివిధ రకాల పూలు, అటవీ మొక్కలు, పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు ఉన్నాయంటున్నారు. ఇండ్లలో పెంచుకునే పూల మొక్కలను కూడా
పంపిణీ చేస్తామని తెలిపారు.



## నగరంలో ఆషాఢ బోనాల సందడి

హైదరాబాద్,జూన్ 26: ఆషాఢ మాసం బోనాలు భాగ్యనగరంలో ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో తొలి బోనంతో బోనాల సందడి ప్రారంభమైంది. తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నగరంలో సందడి మొదలయ్యింది. ఈ క్రమంలో గోల్కొండ జగదాంబిక మహంకాళి, ఎల్లమ్మ తల్లికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత బోనం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కవిత పేర్కొన్నారు.

## నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం

### 29న బోర్డును ఆవిష్కరించనున్న హోంమంత్రి అమిత్ షా
### నిజామాబాద్ పర్యటనలో కిషన్ రెడ్డి వెల్లడి



నిజామాబాద్,జూన్26: నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తో సిఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అమిత్ షా రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపి ధర్మపురి అర్వింద్, స్థానిక నేతలతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

## తేజేశ్వర్ హత్యలో సంచలన విషయాలు

గద్వాల,జూన్26(: భార్య కామదాహానికి బలైన తేజేశ్వర్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. తేజేశ్వర్ కదలికల కోసం బైకుకు జిపిఎస్ అమర్చినట్లుగా గుర్తించారు. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్‌ను ఆయన భార్య ఐశ్వర్య హత్య చేయించినట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం గద్వాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన కీలక విషయాలను ఆయన వెల్లడించారు. వివాహమైన నెలకే ప్రియుడు, బ్యాంక్ మేనేజర్ తిరుమల్‌రావుతో కలిసి ఐశ్వర్య కుట్ర చేసినట్లు తెలిపారు. సుపారీ గ్యాంగ్ సాయంతో భర్తను చంపించినట్లు వివరించారు. ‘ఈనెల 17న తేజేశ్వర్ అదృశ్యమయ్యాడు. ఈనెల 21న గాలేరు– నగరి కాల్వలో ఆయన మృతదేహం లభ్యమైంది. గతేడాది డిసెంబర్‌లో ఐశ్వర్య–తేజేశ్వర్‌కు నిశ్చితార్థం జరిగింది. అప్పటి నుంచే తేజేశ్వర్‌ను హతమార్చేందుకు తిరుమల్‌రావు, ఐశ్వర్య కుట్ర చేశారు. ఈ హత్యకు తిరుమల్‌రావు సుపారీ ఇచ్చారు. బ్యాంకులో రుణం కోసం తన వద్దకు వచ్చిన నగేశ్‌తో ఒప్పందం చేసుకున్నాడు. తేజేశ్వర్ కదలికలు తెలుసుకునేందుకు అతడి బైక్‌కు జీపీఎస్ అమర్చారు. పొలం గురించి మాట్లాడదామని నిందితులు తేజేశ్వర్‌ను కారులో తీసుకెళ్లి వేటకొడవళ్లతో హతమార్చారు. మృతదేహాన్ని గాలేరు–నగరి కాలువలో పడేశారు. నిందితులు ఇటీవల మేఘాలయలో జరిగిన హనీమూన్ మర్డర్ కేసు గురించి చర్చించుకున్నారు. ఆ తరహాలో దొరక్కూడదని మాట్లాడుకున్నారు. ఐశ్వర్యను రెండో పెళ్లి చేసుకోవాలని తిరుమల్‌రావు ప్రణాళిక రచించాడు. హత్య తర్వాత తిరుమల్‌రావు, ఐశ్వర్య లద్దాఖ్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఐశ్వర్య తల్లితో తిరుమల్‌రావుకు వివాహేతర సంబంధం ఉంది. ఈ కేసులో ఇప్పటి వరకు 8 మంది నిందితులను అరెస్ట్ చేశామ ఎస్పీ తెలిపారు.

## 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత

ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం
న్యూఢిల్లీ,జూన్ 26: రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే పక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6? ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

మనం ప్రజల హక్కులకు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం. కేవలం మనకు అధికారం మాత్రమే లేదు. బాధ్యతలు కూడా ఉన్నాయి. తీర్పుల గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు అన్నది జడ్జీలను ప్రభావితం చేయకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి‘ అని పేర్కొన్నారు. తాను రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అండగా నిలుస్తానన్నారు. బుల్డోజర్ న్యాయంపై తాను ఇచ్చిన తీర్పు మీద ఆయన స్పందించారు. ప్రతిఒక్కరికీ నివసించేందుకు ఇల్లు ఉండాలన్నారు. చిన్నప్పుడు తాను ఆర్కిటెక్ట్ కావాలనుకొన్నట్లు చెప్పారు. కానీ, తాను లా చదవడం తన తండ్రి కోరిక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన అరెస్టు కావడంతో.. లా చదవలేక పోయారన్నారు.

# విద్యార్థులు యువత మాదక,ద్రవ్యాల మత్తులో పడవద్దు...

## .ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్

### విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. ..ఎస్ ఐ స్వప్న

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 26 /అక్షరం న్యూస్ :**
ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏ ఎస్ పి ఛాంబర్ లో అవగాహన వాల్ పోస్టర్ లను భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు యువత మాదక ద్రవ్యాలకు , చెడు వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు చేశారు. ప్రజలు కూడా మాదక ద్రవ్యాలు అక్రమ అమ్మకం కొనుగోలు చేస్తున్నట్టు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిమాణాలు పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్టణ ఎస్సై స్వప్న, శ్రీ సురక్ష హాస్పిటల్ డాక్టర్ అక్కినేని లోకేష్ లు మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల మత్తులో చిక్కుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు.మాదకద్రవ్యాల డ్రగ్స్ నిర్మూలన పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా మాదకద్రవ్యాలైన గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపైన లఘు చిత్రం ద్వారా విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఇటీవల కాలంగా యువత దుర్ వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెడు స్నేహాలు చేయకూడదని డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు వాడిన, అమ్మిన వాడమని ప్రోత్సహించిన వారి వివరాలను తెలియజేయాలని ఆయన తెలిపారు. తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.



విద్యార్థి దశలో చక్కటి ప్రణాళిక బద్ధంగా చదువులను కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు క్రమశిక్షణ విద్యార్థుల అవసరమని క్రమశిక్షణతోనే విద్యాభ్యాసం జరగాలన్నారు అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్యామ్ ప్రసాద్ ,కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి, మదర్ తెరిసా ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి,ట్రస్ట్ సభ్యులు బూరం .నవీన్ షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మహ్మద్ సింద,కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు

# సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు

### పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టిన భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 26 /అక్షరం న్యూస్ : పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను ఉపేక్షించేది లేదని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. గంజాయి, మద్యం,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై కొంతమంది యువత సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.ఇకపై భద్రాచలం పట్టణంలో పోలీసు వారు అనుమానిత ప్రాంతాల్లో,గంజాయి హాట్స్పాట్స్ గా గుర్తించిన ప్రదేశాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.భద్రాచలం మీదుగా వివిధ ప్రాంతాల నుండి ఎలాంటి నిషేధిత పదార్థాలు తరలి వెళ్లకుండా పగలు,రాత్రి తేడా లేకుండా పోలీసులు వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.భద్రాచలం పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా ఆకతాయిలు గంజాయి సేవిస్తున్నట్లు గానీ,రవాణా చేస్తున్నట్లుగానే సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం



అందించాలని కోరారు.ఇందులో భాగంగానే బుధ వారం రాత్రి సమయంలో ఏఎస్పీ భద్రాచలం పట్టణంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.

# పిల్లలకు మదకద్రవ్యల గురించి అవగాహన కల్పించాలి : సఖీ రమాదేవి




**భద్రాద్రి కొత్తగూడెం /లక్ష్మీదేవిపల్లి / జూన్ 26/అక్షరం న్యూస్ :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం లోని శ్రీ రామ చంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అంతర్జాతీయ మదకద్రవ్యల వ్యతిరేక దినోత్సవం ను పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ %ఉ% వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు రమాదేవి ప్రసంగిస్తు డ్రగ్స్ గురించి పాఠశాల్లో పిల్లలకు పూర్తి స్థాయిలో ఆవగాహన కల్పించాలని, ఈ మదకద్రవ్యల బాధితులు ఈ మధ్య కాలంలో ఎక్కువగా మైనర్ పిల్లలే ఉంటున్నారని, ఆభం శుభం తెలియని పసి పిల్లలకు చాక్లెట్ల రూపంలో ఈ డ్రగ్స్ కు అలవాటు చేస్తూన్నరని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు భాధ్యత గా ప్రతి బిడ్డ పై ప్రత్యేక శ్రద్ధ చూపడం ద్వారా పిల్లలను ఈ మదకద్రవ్యల బారీ నుండి కాపాడుకునేందుకు ఆవకాశం ఉంటుందని తెలిపారు. సమాజంలో లో ఈ మదకద్రవ్యల బాధితులను గుర్తిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. మదకద్రవ్యల బాధితులకు రిహబిలేషన్ సెంటర్లో పూర్తి స్థాయిలో చికిత్సలు అందించి వారిని తిరిగి సామాన్య స్థితిలో తెచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సదుపాయాలు కల్పించాయని తెలియ చేశారు. మదకద్రవ్యల భాదిత కుటుంబలు భయపడాల్సిన అవసరం లేదని, భాదితులకు మనోధైర్యం ఇచ్చి రిహబిలేషన్ సెంటర్ లో చేర్చాలని, డ్రగ్స్ రహిత భారత దేశాన్ని నిర్మించేందుకు ప్రతి పౌరుడు భాధ్యత గా పని చేయలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్ తులసి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, భోదనేతర సిబ్బంది, విధ్యార్ధిని విధ్యార్ధులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగం తో జీవితం అంధకారం...

### అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. కవిత .

భద్రాద్రి కొత్తగూడెం /, కొత్తగూడెం /జూన్ 26/అక్షరం లీగల్ న్యూస్ –:
మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని, డ్రగ్స్, గంజాయి వంటి వాటికి యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.కవిత అన్నారు. కొత్తగూడెం లో ఉన్న శ్రీ రామచంద్ర ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కళాశాలలో గురువారం జూన్ 26, అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగ జరిగిన న్యాయ చైతన్య కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. యువతకు బాధ కలిగినప్పుడు మత్తు పదార్థాలకు అలవాటు పడి దాన్ని వ్యసనంగా మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగ ఉంటూ ఆరోగ్యకరమైన జీవితం గడపాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి చెడు అలవాటుకు దూరంగా ఉండాలని తెలిపారు. డ్రగ్స్ వినియోగం సమాజంలో అతిపెద్ద సమస్యగ మారిందని ముఖ్యంగ యువత వాటి భారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన నిశితంగా పరిశీలిస్తుండాలని కోరారు. కార్యక్రమం అనంతరం న్యాయమూర్తి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్




కౌన్సిల్ వి.పురుషోత్తమరావు, డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ సాహితీ, పావని, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. పద్మ, డి.రమేష్, వైస్ ప్రిన్సిపల్ డా. ఎం.పూర్ణ, యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ చందర్ రావు, డా.ఎన్. శ్రీదేవి, పి. శ్రీనివాసరావు, న్యాయవాదులు ఎండి సాధిక్ పాషా, మారపాక రమేష్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ పెద్దల బుజ్జగింపులకు సిడిసి చైర్మన్ రాజీనామా ఉపసంహరణ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 26/అక్షరంన్యూస్:**
ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ పె ద్దల బుజ్జగింపులకు సిడిసి చైర్మన్ మొహ మ్మద్ ఇర్షాదుద్దీన్ తన రాజీనామాను ఉప సంహరించుకున్నారు గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీకి పూర్తి విధేయులైనవారిని అ డుగడుగునా అవమానపరుస్తూ విస్మరిస్తు పార్టీ ద్రోహులకు కీలక బాధ్యతలను అప్ప గించడానికినిరసిస్తూ దానికితోడుఎమ్మెల్యే మదన్మోహన్ పీఏల ఆగడాలపై వారు నడి పించే వ్యవహారాలకు విసుగుచెంది కామా రెడ్డి సిడిసిచైర్మన్ మొహమ్మద్ ఇర్షాదుద్దీన్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే తాజా గాఆయనకుపార్టీపెద్దలు నాయకులు బుజ్జ గించి తన రాజీనామాను ఉపసంహరించు కోవాలనిసూచించగా వారి అభీష్ఠమేరకు తన రాజీనామాను ఉపసంహరించుకున్న ట్లుఆయనతెలిపారుఈసందర్భంగా అక్షరం ప్రతినిధితో ఆయన మాట్లాడుతూఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుచాలామంచివాడని ముస్లిం మైనారిటీ వర్గీయుడైనతనపైనమ్మకంతో సిడిసి పదవి ని తనకు కట్టబెట్టారనీ తాను కూడా ఆయ న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళ లా కృషిచేశానని ఆయనకు ఎల్లవేళలా కృ తజ్ఞుతుడై ఉంటానని అన్నారు ఎమ్మెల్యే కుఆయనపిఏలునడిపించే ఎటువంటి వ్య వహారాలు తెలియవని అయినా తాను ఎ మ్మెల్యే దృష్టికి తీసుకుపోవడానికి ఎన్నో సార్లు ప్రయత్నించానని ఆవేదన వ్యక్తం చే శారు ఎమ్మెల్యే పిఏల నడవడి వల్లే తాను విసుగుచెందిపార్టీ సభ్యత్వానికి పదవికి రా జీనామా చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు ఏది ఏమైనా తనకు పార్టీ ముఖ్యమని పా ర్టీ సిద్ధాంతాలకు తాను ఎల్ల వేళలా కట్టు బడి ఉంటానని అన్నారు పార్టీలో తాను చి న్నవాడైన పార్టీ పెద్దలను గౌరవించి పార్టీ పెద్దలఅభీష్టమేరకుతన రాజీనామాను ఉ పసంహరించుకున్నట్లు ఆయన తెలిపారు

# గ్రామపంచాయతీ వారు ఇచ్చిన రేటు కంటే అధిక మొత్తంలో "ఆశీలు" వసూలు...


### భక్తులను ఇబ్బందికి గురి చేస్తున్న ఆశీలు వసూలుదారుల పై గ్రామపంచాయతీ ఈవో కి ఫిర్యాదు చేసిన... యూత్ కాంగ్రెస్ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షుడు ఎడారి ప్రదీప్ కుమార్ ...



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 26 /అక్షరం న్యూస్ :**
భద్రాచల శ్రీ సీతరామచంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకునే భక్తులు చిన్న కారులు మరియు ఆటోల ద్వారా ఆలయానికి వెళ్లే దారిలో గ్రామపంచాయతీ ఆశీలు పాట ద్వారా ప్రభుత్వం వారు నిర్ణయించిన ధర 50/–రూ వసూలు చేయవలసి ఉండగా, 100/– రూపాయలు వసూలు చేస్తున్నారని విషయం యూత్ కాంగ్రెస్ వారి దృష్టికి రావడంతో ఈరోజు యూత్ కాంగ్రెస్ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి ప్రదీప్ కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ చింతిరేల సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో కి ఆశీలు నిర్వాహకులపై ఫిర్యాదు చేయడం జరిగింది. భక్తుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్న ఆశీలు నిర్వాహకులపై త్వరితగతన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వారు ఫిర్యాదు ద్వారా ఇవ్వగలరని కోరడం జరిగింది.

# జిల్లా డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు సేవలు అమోగం

### ప్రశంస పత్రాన్ని అందజేసిన ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 26 /అక్షరంన్యూస్ :**
భద్రాద్రి జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యావిధాన పర్యవేక్షణ, కళాశాలల మెరుగైన నిర్వహణ, మంచి ఉత్తీర్ణతా శాతానికి కృషి చేసినందుకు గాను జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు ను ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ప్రశంసించారు. ఈ సందర్భంగా కమిషనర్ చేతుల మీదుగా జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంచడానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి డిఐఈఓ చేస్తున్న కృషిని కమిషనర్ కృష్ణ ఆదిత్య కొనియాడారు. జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ గా,భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తూ రాష్ట్రంలోనే వృత్తి విద్య విభాగంలో భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమస్థానం సాధించడం లో డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు కృషి ఎనలేనిదని కమిషనర్ కృష్ణ ఆదిత్య పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని ఆకాంక్షించారు. , భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి తోపాటు అధ్యాపకులు సంపత్ కుమార్ , పద్మావతి,స్వరూప ,ఉమాలక్ష్మి ,ఆనంద్ బాబు ,బాలకృష్ణ ,శ్రీనివాస రావు ,రత్నం ,గరుడాచలం,భూక్యా మాన్ సింగ్,లక్ష్మి ప్రసన్న , హేమలత , సోమేశ్ లు ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు కు శుభాకాంక్షలు తెలిపారు

# మరోమూడేళ్లు సిఎం రేవంత్ రెడ్డే

### ఆ తరవాత ఛాన్స్ కోసం నేను ప్రయత్నిస్తా

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్,జూన్26:
మరోమూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

# స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల సమస్య !

స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు లైన్ క్లియర్ చేయడంతో పాటు, డెడ్‌లైన్ కూడా విధించింది. మరోవైపు 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ఎస్, బిజెపి డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేసి చరిత్ర సృష్టించామని, మోడీకి సవాల్ విసిరామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. స్థానిక ఎన్నికల్లో ఎలా అమలు చేస్తారన్నదానికి అసలు ప్రణాళిక ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కేంద్రం దీనికి ఆమోదం తెలిపితేనే ముందుకు సాగం సాధ్యం అవుతుంది. ఎన్నికలను 3 నెలల్‌లోగా పూర్తి చేయాలని హైకోర్టు గడువు విధించడంతో బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర సర్కారు కసరత్తు చేయాల్సి ఉంది. ఎలా చేస్తే అడుగు ముందుకు పడుతుందో ఇప్పుడు సవాల్ కానుంది. కేంద్రాన్ని తిడుతూ పోతే సమస్య పరిష్కారం కాదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఉభయ సభల్లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పటికే పంపించింది. ప్రస్తుతం ఈ రెండు బిల్లులు అక్కడే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని ఆమోదింప చేయాలని ఢిల్లీలో ధర్నా కూడా నిర్వహించారు. కిషన్‌రెడ్డి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అయితే బిసి కులగణన అంతా తప్పుల తడకగా ఉందని బిజెపి వాదిస్తోంది. మరోవైపు కేంద్రం చేసే గణనకే చట్టబద్ధత ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లేదా పదేపదే ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశాన్ని ఎలా అమలు చేస్తారన్నది చూడాలి. ప్రస్తుతం ఎస్సీలకు 18, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే మొత్తం రిజర్వేషన్లు 70 శాతం చేరే అవకాశం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించరాదని ఇప్పటికే సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేస్తే మొత్తం ఎన్నికల పక్రియ నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. అలాంటప్పుడు కేంద్రం అంగీకరించకుండా 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదు. అది కాకుంటే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కూడా సాధ్యం కావు. అందువల్ల పార్టీ పరంగా 42శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామనే ప్రకటన చేయడం మినహా మరోమార్గం లేదు. బిసి రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా తమిళనాడుకు కల్పించినట్లే తమకు రక్షణ కల్పించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కానీ కేంద్రం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతం మించరాదనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నది. దీంతో కోర్టు తీర్పులు, రాజ్యాంగ నిబంధనలులాంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్లాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును గత మార్చిలోనే అసెంబ్లీ అమోదించింది. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలో తీసుకునే నిర్ణయం కాకపోవడంతో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ప్రస్తుతం ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇప్పటివరకూ రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించి, ఆచితూచి అడుగేయాలని భావిస్తున్నట్లుగా




కనిపిస్తోంది. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంపైనా ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది. అయితే రాజ్యాంగ పరంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తరవాతే రాష్ట్రపతి ఆఓదం తెలుపుతారు. కాబట్టి ఇలాంటి విషయాల్లో రాష్ట్రపతి కూడా న్యాయ సలహాకు పంపుతారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే జీవో ఇవ్వడం సాధ్యమువుతందా

అన్న విషయం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇలా చేయడం వల్ల వచ్చే న్యాయపరమైన చిక్కులపైనా ప్రభుత్వం ఆరా తీస్తున్నది. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో అంటే ఈ మూడు నెలల్లో కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం రాకపోవచ్చు. అందువల్ల పార్టీపరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి.. ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం. మరోవైపు హైకోర్టు తీర్పు తరవాత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే హైకోర్టు తీర్పు తర్వాత సీఎస్ రామకృష్ణారావును పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులోని అంశాలను వివరించారు. రిజర్వేషన్లపై క్లారిటీ వస్తే.. వెంటనే ఎన్నికల పక్రియ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి సీఎస్ రామకృష్ణారావు వివరించినట్లు తెలిసింది. రిజర్వేషన్ల బిల్లుపై రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఆమోదం రాకుంటే తమిళనాడు తరహాలో సుప్రీంకోర్టు మెట్లెక్కాలని కొందరు సూచించినట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలో కులగణన, ఇక్కడి నుంచి వెళ్లిన రిజర్వేషన్ల బిల్లులపై కేంద్రం పెద్దగా స్పందించడం లేదు. సానుకూలతనూ వ్యక్తం చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే కేంద్రం జనగణనతోపాటు కుల గణన చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. సమగ్ర కులగణన సర్వే వివరాలు, అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లు ఆధారంగా నేరుగా బీసీలకు నేరుగా 42 శాతం రిజర్వేషన్లను ప్రకటిస్తే వచ్చే న్యాయపరమైన చిక్కుల నేపథ్యంలో.. ప్రభుత్వం ఏం చేస్తుందన్న చర్చ సాగుతోంది. ఓ రకంగా ఇది అంత సులవైన విషయం కాదు. ప్రభుత్వ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది.

# స్కూల్స్,కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత

### ఫీజులు వసూళ్లే కాదు..పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే
### అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి
### మదక ద్రవ్యాలను అరికట్టే సందర్భంలో కఠిన చర్యలు తప్పవు
### డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,జూన్26:స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. ఫీజులు తీసుకుంటాం.. బాధ్యత తీసుకోం అంటే కుదరదని హెచ్చరించారు. బిహేవియరల్ ఛేంజెస్ గురించి చెప్పే సైకాలజీ ప్రొఫెషనల్స్ ను నియమించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పును గమనించాల్సిన బాధ్యత టీచర్లది, యాజమాన్యాలదేనని అన్నారు.

శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢిల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందిం

చేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని ‘కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ‘తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వందసార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చానని అన్నారు. యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. సబ్జెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలన్నారు. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది‘ అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు‘ అని



సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు...తదితరులు పాల్గొన్నారు.

### పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్
### ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క

తెలంగాణలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ‘ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూళ్ల దాకా ప్రవేశించింది. చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది.

ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి,‘ అని సీతక్క అన్నారు. డ్రగ్స్‌ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ‘ఇలాంటి వారిని సొసైటీ కూడా తిరస్కరించే అవకాశం ఉంది. ఇది కేవలం వారి జీవితమే కాదు ? సమాజానికే ప్రమాదం‘ అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వాడకం మూలంగా చిన్నారులపై అత్యాచారాలు, వృద్ధులు ఆడపిల్లలపై రేపులు, హత్యలు వంటి దారుణాలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ‘ఇది నేరం మాత్రమే కాదు, మానవత్వాన్ని మరిచే స్థితి,‘ అని అన్నారు.

ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉన్నదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ‘ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తుపదార్థాలను తిరస్కరించి, డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేయాలి‘ అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ శాఖకు, కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. డ్రగ్స్ వంటి ముప్పుల నుంచి సమాజాన్ని రక్షించాలంటే, ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

# అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లు మార్పు

### ఇందిర క్యాంటీన్లుగా మారుస్తూ నిర్ణయం

హైదరాబాద్,జూన్ 26: అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లను ఇందిర క్యాంటీన్లుగా మార్చాలని జిహెచ్ఎంసి నిర్ణయించింది. హైదరాబాద్ నగరంలో కేవలం రూ.5 కే భోజనం పెడుతూ పేదల కడుపు నింపుతున్న అన్నపూర్ణ భోజన కేంద్రాల పేరు మార్చేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. అన్నపూర్ణ కేంద్రాలకు ఇందిర క్యాంటీన్లుగా పేరు మార్చేందుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.భోజన కేంద్రాలలో ఇప్పటి వరకు మధ్యాహ్న భోజనం మాత్రమే పెడుతున్నారు. ఇక నుంచి ఇందిరా క్యాంటీన్లలో 5 రూపాయల భోజనంతో పాటు బ్రేక్ ఫాస్ట్ (టిఫిన్) అందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అదే విధంగా భోజన కేంద్రాలకు పర్మనెంట్ ప్లేస్, నిర్మాణాల పునరుద్ధరణ కు కమిటీ ఆమోదం తెలిపింది. ఇక నగరంలో ఉన్న టాయిలెట్లను పే అండ్ యూజ్ పద్ధతిలో నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. అలాగే హైదరాబాద్ ను బెగ్గర్ ఫ్రీ సిటీగా మార్చేందుకు జీహెచ్ఎంసీ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. సిటీలోని జంక్షన్స్ దగ్గ ఉన్న బెగ్గర్స్ ను గుర్తించి షెల్టర్ హోమ్స్ కు తరలిస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. యాచకుల నుంచి వివరాలు తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు . నగరంలో పబ్లిక్ ను యాచకులు ఇబ్బందులు పెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. పౌరసంఘం అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యుసిడి) విభాగం గత రెండు మూడు రోజులుగా ఈ ఆపరేషన్‌ను ముమ్మరం చేసింది. ప్రధాన జంక్షన్లు, దేవాలయాలు, మసీదులు, జన సమూహ ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి, వైద్య పరీక్షలు చేసి జిహెచ్ఎంసి షెల్టర్ హోమ్‌లకు తరలిస్తున్నారు. గత వారం రోజుల్లో 221 మంది బెగ్గర్స్ ను గుర్తించారు జీహెచ్ఎంసీ

అధికారులు.. వీరిలో 173 మంది పురుషులు, 37 మంది మహిళలు, 11 మంది పిల్లలు ఉన్నారు. 19 మందిని షెల్టర్ హోమ్స్ కు తరలించారు. మిగతా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. బషీర్ బాగ్, సెక్రెటేరియట్, నాంపల్లి, బేగంబజార్ తో పాటు ఇతర జంక్షన్స్ లో ఉన్న బెగ్గర్స్ ను తిరలించారు అధికారులు. బెగ్గర్స్ తో పాటు ఫుట్ పాత్ పై ఉండేవారిని తరలించే పక్రియ రెగ్యులర్ గా కొనసాగుతుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ చెప్పారు. ఈ స్పెషల్ డ్రైవ్ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

### అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం



న్యూఢిల్లీ,జూన్ 26(: భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావరిరటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాదిస్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్'.. నాసా, స్పేస్‌ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్‌ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. రోదసి యాత్రల సమయంలో కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం.. ఇలా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను చేయనున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టిస్తున్నారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టి శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా ఆయన ఘటన సాధించారు. ఆక్సియం-4 ఐఎస్ఎస్‌తో డాక్ అయింది. దాదాపు నెల రోజుల ఆలస్యం, అనేక వాయిదాల తర్వాత జూన్ 25న స్పేస్‌ఎక్స్ డ్రాగన్ ÷÷-లట్ ఆక్సియం-4 విజయవంతంగా అంతరిక్షంలోకి బయలుదేరింది. ఇలా ఐఎస్ఎస్ చేరుకున్న మొదటి భారతీయుడి రికార్డు కూడా శుభాన్షు శుక్లా ఖాతాలో చేరింది. 28 గంటలు ప్రయాణించిన డ్రాగన్ అంతరిక్ష నౌక ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్(ఐఎస్ఎస్)ను చేరుకుంది. భూమికి 418 కిలోమీటర్ల ఎత్తులో ఎగురుతూ, గంటకు 17,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఐఎస్ఎస్ ని చేరుకోవడానికి అంతరిక్ష నౌక అనేక విన్యాసాలు చేయాల్సి వచ్చింది. ఆక్సియం-4 బృందం ఐఎస్ఎస్‌లో దాదాపు 14 రోజులు ఉంటారు. అక్కడ ఉన్న సిబ్బందితో కలిసి పనిచేస్తారు. 60 కంటే ఎక్కువ సైన్స్ ఎక్సపరిమెంట్స్ నిర్వహిస్తారు. క్యాన్సర్ పరిశోధన, డీఎన్ఏ రిపేర్ వంటివి ఇందులో భాగంగా ఉన్నాయి. భారత్ నుంచి శుభాన్షుతో పాటు పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కీ-విస్నియెవ్స్కీ, హంగేరీకి చెందిన టిబోర్ కాపు అమెరికాకు చెందిన కమాండర్ పెగ్గీ విట్సన్ ఈ వ్యోమనౌక ద్వారా ఐఎస్ఎస్ చేరుకున్నారు. మిషన్ పైలట్ అయిన శుక్లా, అంతరిక్షంలోక వెళ్లిన రెండో భారతీయుడిగా హిస్టరీ క్రియేట్ చేశారు. అంతకుముందు 1984లో వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లారు. దాదాపుగా 4 దశాబ్దాల తర్వాత మరో భారతీయులు స్పేస్‌లోకి ప్రవేశించారు.

# ఆదివాసీల హక్కులు బాధ్యత మంత్రి సీతక్కదే

### అణచివేత నుంచి వారిని కాపాడాలి
### మావోయిస్ట్ అధికార ప్రతినిధి జగన్ ప్రకటన

ములుగు,జూన్ 26: ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ గురువారం ఒక లేఖలో పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో ఫారెస్టు అధికారులు, పోలీసులు ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తరతరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న ప్రజలను అరెస్టులు, కేసుల బెదిరింపులతో గూడేలను ఖాళీ చేయించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆదివాసీ బిడ్డ, మాజీ నక్సలైట్‌గా ప్రాచుర్యంలో ఉన్న సీతక్క సొంత నియోజకవర్గంలో ఈ విధంగా జరగడం సిగ్గుచేటు, అవమానకరమని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ ఎందుకు ఆదివాసీల గురించి మాట్లాడడం లేదనేది అందరూ మాట్లాడుకుంటున్నారని తెలిపారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌పై, 1996లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన పీసా చట్టంపై, 2006లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఎఫ్ఆర్ఏ, 1/70 చట్టాన్ని సీతక్క మరచిపోయిందా.. అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ ఆదివాసీలు, భారత రాజ్యాంగం గురించి పదే పదే మాట్లాడుతున్నది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదా అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, బుద్ధిజీవులు కొన్ని వేల సంవత్సరాలుగా ఈ దేశ సందపను కాపాడుతున్న ఈ దేశ మూలవాసులైన

ఆదివాసీలను కాపాడుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఆదివాసీలు అడుగుతున్నది భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు, నిర్ణయాధికారంతో అభివృద్ధిని కోరుకుంటున్నారని, అందరూ వారి హక్కుల అమలు కోసం అండగా ఉండాలని జగన్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# ఆత్మహత్య కోసమే పట్టాలపైకి కారు

### హాట్‌టాపిక్‌గా యువతి వ్యవహారం

హైదరాబాద్,జూన్ 26:శంకర్ పల్లి రైలు పట్టాలపై కారు తీసుకెళ్లిన లేడీ కేసులో కొత్తకోణం వెలుగులోకి వచ్చింది.. ఆత్మహత్య చేసుకునేందుకు కారుతో సహా పట్టాల మీదకి వెళ్ళినట్లు పోలీసులు గుర్తించారు. గురువారం ఉదయం తాను ఉంటున్న ఫ్లాట్ నుంచి కార్ తో సహ బయటికి వచ్చింది సోనీ. తన దగ్గరున్న కుక్కను నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో వదిలి వెళ్ళిపోయింది. సూసైడ్ చేసుకోవడానికి కార్ తీసుకొని రైలు పట్టాలపైకి వచ్చింది. కుటుంబ కలహాలే దీనికి ప్రధాన కారణమని పోలీసుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆర్మీలో జాబ్ చేయాలని సోనీ ప్రయత్నం చేసింది.. కానీ తల్లిదండ్రులు ఒప్పుకోలేదు.. మరోవైపు తాను పనిచేస్తున్న సాఫ్ట్వేర్ కంపెనీ నుంచి ఉద్యోగం తొలగించారు. తల్లిదండ్రుల ఆర్మీ జాబు నిరాకరణ, ఉద్యోగం పోవడంతో మానసిక ఆందోళన చెందింది. కార్ తో సహా ట్రైన్ కు ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకోవాలని ప్లాన్ చేసింది. అయితే ఇదంతా రీల్స్ కోసమని తొలుత భావించారు.

వివరాల్లోకి వెళితే రైలు పట్టాలపై ఓ యువతి హల్‌చల్ చేసింది. ఆమె నిర్వాకంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. నాగులపల్లి-శంకర్‌పల్లి మార్గంలో పట్టాలపై సుమారు 7 కి.మీ మేర యువతి కారు నడిపింది. కారును అడ్డగించిన స్థానికులను ఆమె చాకుతో బెదిరించింది. అదే మార్గంలో వస్తున్న ఓ రైలు లోకో పైలట్ గమనించి ట్రైన్‌ను ఆపారు. స్థానికులు అతికష్టం మీద యువతిని పట్టుకున్నారు. యువతి చేసిన పనితో సుమారు 2 గంటల పాటు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం శంకర్‌పల్లి పోలీసులు అక్కడికి చేరుకుని ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పట్టాలపై కారు నడిపిన యువతిని లక్నోకి చెందిన రవికా సోనీగా గుర్తించారు. రీల్స్ కోసమే ఈ నిర్వాకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఆమె హైదరాబాద్‌లోని ఓ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తించినట్లు సమాచారం. ఇటీవల రవికా సోనీని ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ క్రమంలో ఆమె మతిస్థిమితం కోల్పోయిందా? డ్రగ్స్ తీసుకుందా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. ప్రస్తుతం యువతిని చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



# ఆర్థిక హొదాను ప్రదర్శించే వేధికగా పెళ్లిళ్లు

# విస్తరిస్తున్న షో ఆఫ్" సంస్కృతి

**సుల్తానాబాద్, అక్షరం న్యూస్ ప్రతినిధి, జూన్ 26.**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ)**

పెండ్లి అనేది మన దేశ సంస్కృతిలో అత్యంత ముఖ్యమైన, ఆనందకరమైన సంఘటన. ఇది కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య బంధం మాత్రమే కాదు, రెండు కుటుంబాలను,వారి సంప్రదాయాలను ఒక్కటి చేసే పవిత్ర కార్యక్రమంగా భావిస్తారు. అయితే, ఆధునిక కాలంలో ఇది కాస్త దారి తప్పుతుంది. ప్రస్తుత సమాజం లో పెళ్లి ఒక సవాల్ గా తమ ఆర్థిక బలాన్ని ప్రదర్శించుకునే వేధిక లా చూడబడుతుంది. షో ఆఫ్" సంస్కృతి నిండి ఖరీదైన వేదికలు, డెకరేషన్లు, డిజైనర్ దుస్తులు, ఆభరణాలు, ఆహారం,ఖరీదైన విదేశీ మద్యం, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ లాంటి ఆర్భాటల తో సమాజం తో పాటు , బంధుమిత్రులు ముందు తమ ఆర్థిక స్థితిని, హొదాను ప్రదర్శించేందుకు కొందరు, కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఎంత ఆర్భాటంగా పెళ్లి జరిగితే అంతా ప్రేస్టేజి పెరుగుద్ది అనే మూర? నమ్మకం కొందరి లో నిండి ఉంధి. అందుకు తగినట్లు గా వారి ఖర్చులు కూడ కోట్ల లో ఉంటున్నాయి, అయితే వీరి కారణంగా సమాజం లో తప్పుడు సంకేతాలు వెళుతున్నాయి. సామాన్య కుటుంభాలు సైతం సమాజం ఏమనుకుంటుందో అనే భయంతో అప్పులు చేసైన పెళ్లిళ్లు ఆర్భాటంగా చేసేందుకు సిద్దం అవుతున్నారు, తర్వాత ఏమైతే అదే అయ్యేది ముందు ఆర్భాటంగా పెళ్లి తంతు ముగిద్దాం అనే దొరణి కు అలవాటైపోతున్నారు. మరికొందరు యువకులు తగ్గేదెలే' అనే లెవెల్ లో తాహతుకు మించిన ఖర్చు తో

**అప్పుల ఊబిలో ఇరుక్కుంటున్న యువత.**
**కుల సంఘాలు అవగాహన కల్పించాలి.**
**ఆర్భాట పెళ్లిళ్లను ప్రజా ప్రతినిధులు బహిష్కరించాలి.**

అప్పుల్లో కూరుకు పోతున్నారు. సామాన్య కుటుంభాలలో ఫంక్షన్ హాల్ అద్దె, క్యాటరింగ్, బంగారం, బట్టలు, ఆహ్వాన పత్రికలు, బ్యాండ్, డీజే వంటి ఖర్చులు తప్పనిసరిగా ఉంటాయి. ఇవన్నీ కూడ భరించే స్తాయిల్లో పూర్తవుతాయి. కానీ పెరుగుతున్న ఈ పోటీ తత్వం కారణంగా సమాజం లో చిన్న చూపు కు గురి కాకుండా ఆర్భాటంగా ఉండాలనే అమాయక పట్టు' వారి జీవితాలను అప్పుల పాలు చేస్తూ జీవితం లో అశాంతి రేకెత్తిస్తుంది. కొంత మంధి విద్యా వంతులు కూడా ఈ విష సంస్కృతి లో చిక్కుకుని ఈ పెళ్లి విషయం లో మాత్రం కొంత మూర?త్వ ప్రదర్శన వైపే మొగ్గ చూపుతున్నారు. పెళ్లి నిశ్చయం అయిన తర్వాత నుంచి మొదలు పెళ్లి తంతు పూర్తయ్యే వరకు జరిగే దుబారా ఖర్చు ను ఒక్క సారి గమనిస్తే, వారి అమాయకత్వం మీద జాలి వేస్తుంది. ఎంత పెద్ద సాఫ్ట్ వేర్ ఉద్యోగి అయినా నిరుపేద యువకుడైన అర్థం చేసుకోవాల్సింది ఒకటుంది. రోజంతా కష్ట పడితేనే కదా నెలసరి జీతం వచ్చేది. అలా కష్ట పడి సంపాదించిన డబ్బును పెళ్లి పేరిట కేవల రెండు మూడు రోజులలోనే లక్షలు దుబారాగా ఖర్చు చేయడం అవసరమా ! యువత ఆలోచించాలి. క్రెడిట్ కార్డుల పై వేరే ఇతర పద్దతుల ద్వారా బ్యాంకుల నుంచి అప్పులు చేసుకుని పెళ్లి తర్వాత నెలసరి ఈ.ఏం.ఐ.ల వలలో చిక్కుకుని రోదిస్తున్న వారెందరో సమాజం లో ఉన్నారు. ఈ విష సంస్కృతి చాలా వేగంగా సమాజంలో విస్తరిస్తుంది. ఒకరిని చూసి మరొకరు అంతే ఆర్భాటంగా, ఇంకా వీలయితే అంతా కంటే ఎక్కువగా, పెద్ద ఎత్తున పెళ్లిలో ఖర్చుచేసే పద్దతికు అలవాటై పోతున్నారు. ఈ పోటీలో చాలా కుటుంబాలు పెండ్లి కోసం అప్పులు తీసుకుంటూ, వాటిని తీర్చడానికి సంవత్సరాలు సంఘర్శిస్తున్నారు, పెండ్లి జరిగిపోయింది. వహ్వాహ అంటూ జానాలు మెచ్చుకున్నారు ఆ తర్వాత ఎవరి దారిన వారు వెళ్ళి పోయారు. ఇక మిగిలింది వాస్తవ జీవితం. ప్రతి నెల కట్టాల్సిన వడ్డీల భాధ తో మొదలవుతున్న వైవాహిక జీవితం అస్తమానం ఆర్థిక ఇబ్బందుల మధ్య గొడవలు పడుతూ,అవమాన పడుతూ, సర్దుకుంటూ ఎదోలా సమయం నెట్టుకు రావడం వరకు దిగజారుతుంది. పెళ్లి చేసుకుని హాయిగా జీవితం గడపాల్సిన యువత ఆవేశంలో చేసిన అప్పుల తాలూకు ఆలోచనల తో సతమతమవుతూ ఉంటే కుటుంభం లో డబ్బు లోటు కారణంగా గొడవలు మొదలవ్వడం, మాట మాట పెరగడం, దీన్నే ఆసరాగా తీసుకుని కొందరు ఆస్తులు అమ్ముకోవడం లేదా సమాజం లో పరువు పోతుందనే భయం తో కొత్త వారి నుంచి ఎక్కువ వడ్డీలకు అప్పులు తీసుకోవడం లాంటి నిర్ణయాలతో ఇంకా అప్పుల ఊబిలోకి దిగజారుతున్నారు. ఈ విష సంస్కృతి ను కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా కుల సంఘాలు, ఆర్భాటంగా జరిగే పెళ్లిళ్లను బహిష్కరించాలి, సాదా సీద గా పెళ్లిళ్లు జరిగేలా తమ వాళ్ళకు అవగాహన కల్పించాలి, రాజకీయ ప్రతినిధులు కూడ



ఆర్భాటంగా జరిగే పెళ్లిళ్లను వారించాలి సమాజంలో దుబారా ఖర్చుల గురించి అవగాహన కల్పించడం ద్వారా, సాదా సీద వివాహాలను ప్రోత్సహించవచ్చు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు,మేధావులు ఈ దిశగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పెండ్లి,నూరేళ్ళ పంట సంతోషం తో మొదలు కావాలి, కానీ దుబారా ఖర్చుల తో ఇబ్బందులు కొని తెచ్చుకోకూడాధు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కార్యదర్శిగా వేల్పుల మహేందర్



**హుస్నాబాద్/సిద్ధిపేట జూన్ 26(అక్షరం న్యూస్)**

సిద్దిపేట జిల్లా సమాచార హక్కుచట్ట సాధన కమిటీ కార్యదర్శిగా హుస్నాబాద్ మండలము,మీర్జాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల మహేందర్ నియమించినట్లు సమాచార హక్కు చట్టం జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజు హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో ప్రకటించారు. అదే సమాచార హక్కు చట్టం గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని సమాచార హక్కు చట్టం గురించి ప్రతి పౌరుడికి తెలియజేయాలనీ ప్రతి పౌరుడు కోరిన సమాచారాన్ని ప్రభుత్వము 30 రోజుల్లోపు ఇవ్వాలని తెలిపారు.సిద్ధిపేట జిల్లా సెక్రెటరీగా మహేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత పెంచడం కోసం, ప్రజల్లో జవాబుదారి విధానాన్ని మెరుగుపరచడం మరియు ఇది రాజ్యాంగం కల్పించిన హక్కు దీనినీ నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో అధికారులకు గాని ఏ శాఖకు కానీ లేదు అన్నారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కార్యదర్శిగా తనను నియమించినందుకు సమాచార హక్కు చట్టం జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజుకు కృతజ్ఞతలు తెలియజేశాడు.

## వైద్య ఆరోగ్యశాఖలో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి టౌన్ జూన్ 26 అక్షరం న్యూస్**



జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమము క్రింద 6 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు 2 బస్తీ దవాఖానాలలో పనిచేయుటకు వైద్యాధికారులు మొత్తం 08 పోస్టుల ఉద్యోగ ప్రకటనకు సంబందించిన జనరల్ మెరిట్ జాబితాను తేది. 27.06.2025 రోజున జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం పెద్దపల్లి నందు నోటిస్ బోర్డుపై ప్రదర్శించడం జరుగుతుందని మరియు జిల్లా వెబ్ సైట్ %www.peddapalli.telangana.gov.in% లో అందుబాటులో ఉంటుందని జాబితాలో అభ్యంతరాలు ఉన్న వారు సంబంధిత డాక్యుమెంట్ లు సమర్పించి తేది. 29.06.2025, సమయం 05.00 గంటల లోపు పరిష్కరించుకోగలరు ఆ తదుపరి జాబితాలో ఎలాంటి సవరణలు చేయబడవని తెలిపారు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి

## క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతం చేసిన వైద్య బృందం

### అభినందనలు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ - 26 అక్షరం న్యూస్**

క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని లిజిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముత్తారం మండలానికి చెందిన నెలలు నిండిన ఒక గర్భిణీ మహిళ పురుటి నొప్పులతో మంథని ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లడం జరిగింది, అక్కడ ప్లేటిలెట్స్ చాలా తక్కువగా ఉండడము తో అక్కడి నుండి పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రికి పంపడం జరిగింది. సదరు మహిళ జూన్ 25న రాత్రి 11.30 మాతా శిశు ఆసుపత్రి, పెద్దపల్లి లో అడ్మిట్ అయ్యారని తెలిపారు.పేషెంట్ కు రొటీన్ బ్లడ్ టెస్టు చేసినప్పుడు ప్లేటిలెట్స్ కౌంట్ చాలా తక్కువగా 58,000 వున్నాయని, ఈ ప్లేటిలెట్స్ సాధారణ కౌంట్ 1.5 లక్షల నుండి 4.5 లక్షల వరకు ఉండాలి. ఈ పేషెంట్ ను డా. అనసూయ సమగ్రంగా పరిశీలించి ప్లేటిలెట్స్ తక్కువగా ఉండడం వల్ల కలిగే రిస్క్ ల గురుంచి కౌన్సిలింగ్ నిర్వహించి జూన్ 26న ఉదయం 7 గంటల 15 నిమిషాలకు శస్త్ర చికిత్స నిర్వహించి డెలివరీ చేయడము జరిగిందని , తల్లి, బిడ్డ ఇద్దరు సురక్షితంగా వున్నారని తెలిపారు. పేషెంటకు ప్లేటిలెట్స్ ఎక్కించడం జరిగింది. ఇంత క్లిష్ట మైన సర్జరీ ని విజయవంతంగా నిర్వహించిన వైద్యుల బృందం డా. అనసూయ, డా. రామం, మెడికల్ సూపరింటెండెంట్ డా. శ్రీధర్ థియేటర్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలను పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో సమర్ధవం తంగా నిర్వహిస్తున్నారని, డెలివరీ కోసం వచ్చిన పేషెంట్ కు అడ్మిషన్ నుంచి నాణ్యమైన వైద్యం, ఆహ్లాదకరమైన వాతావరణం, కావలిసిన మందులు, అవసరమైన అన్ని రకాల పరీక్షలు, వీటితో పాటు అదనంగా టిఫ్ఫా స్కాన్ సేవలు, 2 డి ఎకో సేవలు , నవ జాత శిశు ప్రత్యేక సేవలు పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, పెద్దపల్లి జిల్లా ప్రజలు ఈ సేవలు వినియోగించు కోగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## రైతుభరోసా సంబరాలు





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-26(అక్షరం న్యూస్)**

రైతు భరోసా విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ ముస్తాబాద్ మండలము ఆవునూర్, తెర్లుమద్ది గ్రామంలో రైతులతో కలిస సంబరాలు చేశారు. ఈ సందర్భంగాసీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారుమండల కాంగ్రెస్. పార్టీ అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి మాట్లాడుతూలి రైతులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతోటే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది అన్నారుదేశంలో రైతుల కోసం ఆలోచించిన పార్టీ కాంగ్రెస్ ఒక్కటే అని.వ్యవసాయం అంటే కాంగ్రెస్ కాంగ్రెస్ అంటే వ్యవసాయం.ఇది చరిత్ర పుటల్లో చిరస్థాయిగా మిగిలిపోతాయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 21,000 కోట్ల రైతు రుణమాఫీ 9 రోజుల్లో 9,000 కోట్లు రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా రూపంలో జమ చేసిందన్నారుఇచ్చిన మాట ప్రకారం గత ప్రభుత్వానికి కంటే ఎక్కువగా రైతుభరోసా నిధులు అందజేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రైతు పక్షపాతిగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమంలో ఆవునూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల నవీన్ తెర్లుమద్ది గ్రామ శాఖ అధ్యక్షులు మామిండ్ల శ్రీకాంత్ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు ఆవునూర్, తెర్లుమద్ది గ్రామ ప్రజలు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారుబి

## మాదకద్రవ్యాలకు బానిసలు కాకండి...

### విద్యార్థుల విద్యార్థులకు ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కుమార్ సూచన




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నేటి యువత ముందు చూపు లేకుండా తాత్కాలిక సంతోషం కోసం మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని కోల్పోతున్నారని, కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం విశ్వభారతి హై స్కూల్ లో జరిగిన విద్యార్థుల అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇంకా వారు మాట్లాడుతూ తెలిసీ తెలియని వయసులో మాయమాటలకు మోసపోయి మత్తు మందులకు అలవాటు పడుతున్నారని అది కారుచిచ్చు లాంటిది అని తెలియక అలవాటు పడుతున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తూ రేపటి భావి భారత పౌరులైన అనేది విద్యార్థులు దీనిపైన అవగాహన పెంచుకొని ఇతరులకు తెలియజేయాలని వీటికి దూరంగా ఉండాలని తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో డ్రగ్స్ అవగాహన కోసం పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించి అందులో ప్రతిభ చూపించిన విద్యార్థులకు ఎస్ఐ ఉదయకుమార్ బహుమతులు అందజేశారు. మొదటిబహుమతి ఎం బాలాజీ 10TH క్లాస్,రెండవ బహుమతి జీ శ్రావణి 10TH క్లాస్,మూడవ బహుమతి సుకృత 9TH క్లాస్ విద్యార్థులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ,హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ కానిస్టేబుల్ పురుషోత్తం, కృష్ణారెడ్డి ఇంకా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




## యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి చెడు అలవాట్ల వైపు ఆలోచన వస్తే తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలి**

**అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా అవగాహన ర్యాలీ జేండా ఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -26 అక్షరం న్యూస్**

యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.గురువారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు , డిసిపి కరుణాకర్ తో కలిసి ఐటిఐ గ్రౌండ్స్ నుంచి నందన గార్డెన్స్ వరకు నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు.యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని, మనం చెడు అలవాట్లకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని, ఇది గుర్తుంచుకొని యువత మెలగాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణా, జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ , జిల్లా రవాణా అధికారి రంగారావు, పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కి రావాల్సిన 26 వేల కోట్ల రూపాయల బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**సంస్థ సొమ్మును ప్రభుత్వానికి దానం చేయడంలో ఉన్న శ్రద్ధ... కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో లేదు.**

**నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కోసం జూలై 9 న సింగరేణి లో దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి.**

**జిడికె 11వ ఇంక్లైన్ గేట్ మీటింగ్ లో ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య. జ్యోతి నగర్**

**ఎన్టిపిసి జూన్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి బొగ్గును, విద్యుత్తు ను వాడుకున్న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి 26 వేల కోట్ల రూపాయలు బకాయి పడ్డదని, వెంటనే బకాయిలు చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సింగరేణి బొగ్గును, విద్యుత్తు ను వాడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం సంస్థ కు 26 వేల కోట్ల రూపాయల బకాయిలు పడ్డారని వాటిని ఎందుకు చెల్లించడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 19 వేల కోట్ల రూపాయలు బకాయి పెడితే, ఇవ్వలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా దాదాపు ఏడు వేల కోట్ల రూపాయలు బకాయి పడ్డదని, కనీసం పది వేల కోట్ల రూపాయలు చెల్లించినా సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం, కొత్త గనుల కోసం, మెటీరియల్ కొనుగోలు కోసం, యంత్రాల కొనుగోలు కోసం ఉపయోగించే అవకాశం ఉందని, ఇట్టి బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాకపోవడం వల్ల సింగరేణి సంస్థ అనేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మాదని, మేమే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తో మాట్లాడుతున్నామని చెబుతున్న ఐఎన్టీయుసి నాయకులు ప్రభుత్వం నుంచి బకాయిలు ఎందుకు ఇప్పించడం లేదో కార్మికుల కు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా సింగరేణి సొమ్మును ప్రభుత్వానికి దానం చేయడంలో ఉన్న శ్రద్ధ యాజమాన్యంకు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ ఎందుకు లేదని ఆయన ఆరోపించారు.సింగరేణి కార్మికులకు గనులపై లాకర్ లు ఏర్పాటు చేయడానికి డబ్బులు లేవని చెబుతున్న యాజమాన్యం ప్రభుత్వానికి మాత్రం కోట్ల రూపాయల సి.ఎస్.ఆర్ నిధులను, డి.ఎం.ఎఫ్.టి నిధులను ఇవ్వడం జరుగుతుందని ఆయన ఆరోపించారు. ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయుసి ప్రభుత్వం సింగరేణి సంస్థకు బకాయిపడిన వేల కోట్ల రూపాయలను ఇప్పించడం చేతకాదని, గుర్తింపు సంఘంగా ఏఐటియూసీ చేసిన పనులను మేమే చేశామని చెప్పుకోవడం మాత్రం వస్తుందని ఆయన ఆరోపించారు. కార్మికుల సమస్యలపై పోరాడేది ఎవరో కార్మికులకు బాగా తెలుసన్నారు. సింగరేణి కార్మికులకు అలవెన్స్ లపై ఇన్కమ్ టాక్స్ రద్దు, సొంతింటి కల సాకారం కోసం కృషి చేస్తున్నామని వెల్లడించారు. అలాగే సింగరేణి సంస్థ లాభాల వాటాను ప్రకటించి కార్మికులకు 35 శాతం వాటాను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27 న కొత్తగూడెం లో డైరెక్టర్ పా తో జరిగే సమావేశంలో మాట్లాడుతామని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని నిరసిస్తూ జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఇంకా




ఈ ద్వారా సమావేశంలో ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, బ్రాంచి ఆఫీస్ బేరర్స్ ఎస్ వెంకట్ రెడ్డి, సిద్దమల్ల రాజు , ఎం.చక్రపాణి, సయ్యద్ సోహేల్, చెప్యాల భాస్కర్, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, నాయకులు అక్బర్ అలీ, గొడిశల నరేష్, ఎం.ఎ. గౌస్,సంతోష్ రెడ్డి, కుక్కల శ్రీనివాస్, వెంకట స్వామి, పొన్నం రంజిత్, జక్కుల శ్రీనివాస్, మండల కిరణ్, ఎం.డి.రియాజొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శాకంబరి ఉత్సవం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -26(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆషాడమాసము సందర్భంగా ఆషాడశుద్ద పాడ్యమి రోజున చందా సుజాత విజయకుమార్ గృహము లో. ఆర్యవైశ్య మహిళలు శాకంబరీ అమ్మవారి యొక్క పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, దుంపలు, ఆకుకూరలతో అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం లలితా సహస్రనామ పారాయణము, ఆర్యవైశ్య మహిళలందరూ కలిసి గోరింటాకు ఉత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడు తు ఆషాడ మాసంలో అమ్మవారిని సృష్టిలో లభించే అన్నిరకాల కూరగాయలు, పండ్లు, పూలతో అలంకరించి ఆరాధిస్తారు. ఇలా ఆరాధించడంవల్ల సర్వసుఖాలు సిద్ధిస్తాయని.. చేపట్టిన అన్నిరంగాలలో విజయాలు కలిగి, కోరికలు నెరవేరుతాయని, అమ్మవారి కరుణాకటాక్షాలతో సర్వ శుభాలు కలుగుతాయనేది భక్తుల ప్రగాఢవిశ్వాసం. అని తెలిపారు ఈ కార్యక్రమం లో మండల ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -26(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతబాలికల పాఠశాలలో గురువారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మాదకద్రవ్యాల పై జరుగుచున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగం పై, జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## గోదావరిఖని బస్టాండ్ ఎదుట ప్రజా మరుగుదొడ్డి శుభ్రం చేసిన నగరపాలక సిబ్బంది





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా గురువారం గోదావరిఖని బస్ స్టాండ్ ఎదుట ఉన్న ప్రజా మరుగుదొడ్డి ని రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది పరిశుభ్రం చేశారు , చుట్టూ పెరిగిన ముళ్ళ పొదలను , పిచ్చి మొక్కలను తొలగించారు. బహిరంగ మల మూత్ర విసర్జన చేయకుండా మరుగుదొడ్డి , మూత్ర శాలలు ఉపయోగించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి నేతృత్వంలో మున్సిపల్ సిబ్బంది చుట్టు ప్రక్కల వారికి అవగాహన కల్పించారు. అలాగే 40 వ డివిజన్ లో వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు. నాలా లో పూడిక తీత పనులు 47, 48, 49 డివిజన్ లలో కొనసాగాయి . ఫైవ్ ఇంక్ లైన్ ప్రాంతంలో గోడలపై సందేశాత్మక చిత్రాలు , నినాదాలు లిఖించారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి ,కిరణ్ ,నాగ భూషణం,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ లు , ఆర్ పి లు స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## అత్యాచార కేసులో 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా రూ.2000/-

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ :20-02-2019 రోజున గోదావరిఖని శివాజీ నగర్ కి చెందిన ఆకుల గట్టయ్య మతిస్థిమితం లేని యువతిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో అతనికి 10 సంవత్సరాల జైలు శిక్ష 2000 రూపాయల జరిమానా విధిస్తూ అడిషనల్ సెషన్ కోర్టు శిక్ష విధించింది. ఫిర్యాదు దారులు తన పెద్ద కూతురు పుట్టిన అప్పటినుండి మతి స్థిమితం సరిగా ఉండక ఇంట్లోనే ఉండేది అట్టి అమ్మాయిని మా వాడకు చెందిన ఆకుల గట్టయ్య, కాపు, శివాజీ నగర్ అనే వ్యక్తి యొక్క భార్య ఆకుల బొందమ్మా తన కూతురి డెలివరీ నిమిత్తం విదేశాలకు వెళ్ళగా ఆ సమయంలో గట్టయ్య ఫిర్యాదుదారురాలి మతిస్థిమితం సరిగా లేని తన పెద్ద కూతురుపై అత్యాచారానికి పాల్పడినాడని 11-02-2019 రోజున కడుపు నొప్పిగా ఉందని చెప్పగా హాస్పిటల్ తీసుకొని వెళ్ళగా డాక్టర్ సిటీ స్కానింగ్ చేయమని చెప్పడంతో సిటీ స్కానింగ్ చేపించగా 15 వారాల నాలుగు రోజుల గర్భవతి అని తెలిసినది.

తన మతిస్థిమితం లేని కూతురు గర్భవతి అవ్వడానికి కారణమైన ఆకుల గట్టయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దరఖాస్తు మేరకు అప్పటి ఇన్స్పెక్టర్ పర్స రమేష్ సెక్షన్ 376 2(%శ్రీ)(అ) ఖాఇ% ల ప్రకారం కేసు నమోదుచేసి దర్యాప్తు చేసి దర్యాప్తు నివేదిక కోర్టులో దాఖలు చేయడం జరిగింది.కోర్టు లైజన్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ కొత్తకొండ శంకర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీ. జ్యోతి రెడ్డి, ఏ. రాములు, అడిషనల్ జిల్లా %c% సెషన్స్ కోర్టు గోదావరిఖని లో సాక్షులను విచారించి నేరం రుజువు చేయగా అడిషనల్ జిల్లా సెషన్ కోర్టు గోదావరిఖని గౌరవ న్యాయమూర్తి టి. శ్రీనివాస్ రావు నిందితునికి 10 సంవత్సరాల జైలు శిక్ష, మరియు రూ, 2000/- వేల జరిమానా విధించడం జరిగింది.నిందితునికి శిక్ష విధించడంలో కృషిచేసిన గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీ. జ్యోతి రెడ్డి, ఏ. రాములు, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కొత్తకొండ శంకర్ ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ , పెద్దపల్లి డిసిపి కర్ణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ అభినందించారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 26 అక్షరం న్యూస్:**



మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు గురువారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బియ్యం అందజేశారుబద్దాపూర్ గ్రామం లో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన మల్లంపల్లి రాయమల్లు మరియు కటికలపెల్లి సారక్కఇరు కుటుంబాలకు మినిస్టర్ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఒక్క కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో వనం రామచందర్ రావు, రామగిరి మండల అధ్యక్షులు రొడ్డ బాపు, గ్రామ శాఖ అధ్యక్షులు తోట చంద్ యూత్, అధ్యక్షులు అద్దూరి శ్రీకాంత్, సీనియర్ నాయకులు అద్దూరి ప్రవీణ్, పొట్ల శ్రీనివాస్ వేముల సత్యం కరుపాక సదానందం ఈరగోణి రాజు, రామిండ్ల మనోహర్, రామిండ్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ తండ్రి మృతి... పలువురు నాయకుల పరామర్శ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 26 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తండ్రి కొండు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆర్జీ-3 ఏఐటియూసీ సెక్రటరీ ఏం. ఆర్.సీ రెడ్డి, ఓసీపీ-2 హెడ్ ఓవర్ మెన్ బత్తుల రమేష్, స్థానిక నాయకులు వేముల రాజు, రాంనగర్ కుమ్మరి ఓదేలు, అమరగొండ శ్రీనివాస్, ఆకుల రమేష్ తదితరులు కరీంనగర్ లో వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# ఎనర్జీ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యేలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నూతనంగా ఎనర్జీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన నవీన్ మిట్టల్ గారిని రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాగూర్, పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు విజయ రమణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో విద్యుత్ రంగ అభివృద్ధి, అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల పురోగతిపై వివరాలు, అభిప్రాయాలు పంచుకున్నారు.శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ రామగుండం నియోజకవర్గంలోని ప్రాధాన్యతను వివరించారు. గతంలో దేశానికి విద్యుత్ సరఫరాలో ప్రధానంగా కీలకపాత్ర పోషించిన రామగుండం, మళ్లీ అదే ఘనతను అందుకోవాలని కోరారు. ప్రత్యేకంగా, రామగుండం జెన్కో ప్లాంట్లో 800 మెగా వాట్ల మెగావాట్ల నూతన విద్యుత్ యూనిట్ నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించాలని ఎనర్జీ సెక్రటరీకి విజ్ఞప్తి చేశారు.

ఈ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ ద్వారా:ప్రాంతీయ అభివృద్ధికు దోహదపడుతుంది.ఉద్యోగావకాశాలు భారీగా పెరుగుతాయి. విద్యుత్ సరఫరా స్థిరత సాధ్యమవుతుంది.తెలంగాణ జెన్కో ప్రతిష్ట కూడా మరింత బలపడుతుంది., పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు కూడా ఈ ప్రాజెక్టుకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. పెద్దపల్లి మరియు రామగుండం జిల్లాలో ఉన్న ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఎనర్జీ సెక్రటరీ ఈ వినతిని సానుకూలంగా స్వీకరించి, అన్ని సాంకేతిక పరిపాలన అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశం విద్యుత్ రంగ అభివృద్ధికి ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని శాసనసభ్యులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం దృఢంగా పనిచేస్తోందని వారు తెలిపారు.



## శ్రీ రామ రక్ష పేరుతో ప్రజల ను మోసం చేసే నాయకులను తరిమి కొట్టండి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గానికి సంబంధించి టిఆర్ఎస్, బిఆర్ఎస్ చోటా మోటా నాయకులు శ్రీరామరక్షా అనే కార్యక్రమం చేపట్టి మళ్లీ ప్రజలందరినీ మోసం చేయడానికి ఒక కొత్త నాటకాన్ని సృష్టిస్తూ మళ్లీ మన రామగుండంలో తిరుగుతున్నారు దీనిని ప్రజలందరూ గమనించాలి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి ఆరోపించారు. మళ్లీ మున్సిపల్ ఎలక్షన్లు వస్తేసరికి ఏదో ప్రజల మీద బాగా ప్రేమ ఉన్నట్టు, ప్రేమను వల్లబోసు తప్పుడు ప్రచారాలతో మళ్లీ ప్రజల దగ్గరికి వస్తున్నారు ఆ దొంగ నాయకులు అందరిని ప్రజలందరూ గమనించాలని కోరుతున్నాను.. ఈ దొంగ నాయకులు కొత్త కొత్త మాటలు చెబుతున్నారు 10 సంవత్సరాలు ఈ తెలంగాణ రాష్ట్రం ఏలినట్టి నాయకులు నిన్న ఎలుకలపల్లి సమీపంలో శ్రీరామరక్ష అనే దొంగ కార్యక్రమం చేపట్టి ఎలకలపల్లి పరిస్థితి ఎలా ఉంది ఇక్కడ నీళ్లు ఎట్లా ఉండే, రోడ్లు ఎట్లా ఉండే, డ్రైనేజీ ఎట్లా ఉండే అని చెప్తా ఉన్నారు కొద్దిగా బుద్ధి ఉండాలి ఆ నాయకులకికి..."ఎలుకలపల్లి అనే విలేజ్ కి ఒక్క టూ వీలర్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉండేది "మా ప్రియతమ నాయకులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఠిరాజ్ ఠాకూర్ గారు వచ్చిన తర్వాత లక్ష్మీపురం నుండి ఎలుకలపల్లి వరకు డబుల్ రోడ్డు వేసిన సందర్భాన్ని ఎలుకలపల్లి ప్రజలందరూ గమనించాలి...అభివృద్ధిని చూసి తట్టుకోలేని కొందరు నాయకులు ఈ దొంగ ప్రచారాలు చేయడం మానుకోవాలని ఖబడ్దార్ లో దొంగ నాయకులారా.. మీ దొంగ మాటలు, మీ తప్పుడు ప్రచారం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు...అభివృద్ధి ప్రదాత అభివృద్ధికి మారుపేరు అభివృద్ధికి చిహ్నం మా రామగుండం ముద్దుబిడ్డ ఠిమక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి దీటి బాలరాజు గట్ల రమేష్ నాయకులు దాసరి విజయ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అనుచరులకే ఇందిరమ్మ ఇండ్లు..మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**కరీంనగర్, మానకొండూరు జూన్ 26 (అక్షరం న్యూస్)**
మానకొండూర్ మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయంటూ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పిలుపు మేరకు బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇండ్లు రాని వాళ్ళతో కలిసి నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ నాయకులు గురువారం దర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.కాగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రభుత్వ పథకాలను తప్పుదారి పట్టించేందుకు నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరరిస్తున్నాడంటూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి కాంగ్రెస్ శ్రేణులు కూడా దర్నా నిర్వహించేందుకు సిద్ధమవడంతో మానకొండూరులో ఇరు పార్టీల మధ్య రాజకీయాలు వేడెక్కి ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.ముందస్తు సమాచారం మేరకు జిల్లా యంత్రాంగం ఉదయమే పోలీసు బలగాలను ఏర్పాటు చేయగా పథకాల్లో జరిగిన అవకతవకలను నిరూపించాలని రసమయిని ప్రశ్నించేందుకు వెళుతున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకుని కేశవపట్నం,సైదాపూర్,హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నిర్వహించిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.....కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18నెలలవుతున్నా పేదలకు ఇండ్లు ఇవ్వకుండా కాలం వృదా చేసిందని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామసభల ద్వారా దరఖాస్తులు చేసుకున్న 48వేల మంది లబ్ధిదారులకు 3500ఇండ్లే వచ్చాయని చెప్పిన ఎమ్మెల్యే కనీసం 2వేల ఇండ్లు కూడా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఊరికి ఇన్ని ఇండ్లు వచ్చాయని చెప్పే పరిస్థితిలేని ఎమ్మెల్యే ఇందిరమ్మ కమిటీ పేరుతో ఉన్నోళ్లకే ఇండ్లు ఇచ్చారని మరి నిరుపేదల పరిస్థితి ఎంటని ప్రశ్నించారు.ఏమీ లేనోళ్ళకు కాకుండా ఉన్నోళ్లకే ఇళ్ళిచ్చి జాబితాలో ఉన్న పేర్లను చెప్పడంలేదని ఆరోపిస్తూ ఇందిరమ్మ కమిటీని ఎందుకు ఏర్పాటు చేశారో చెప్పాలన్నారు.ఇళ్ళు రాని పేదలతో బిఆర్ఎస్ నిర్వహించిన దర్నాను అడ్డుకునేందుకు ఎమ్మెల్యే కవ్వంపల్లి అమాయక పేదలను పంపాడని ఇళ్ళు ఎవరికి ఇచ్చావో తేల్చేందుకు దమ్ముంటే ఎమ్మెల్యేనే రావాలంటూ సవాల్ చేశారు. శాంతి యుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నా నిర్వహించేందుకు అదికారుల అనుమతులు తీసుకున్నామని,ఏవరి అనుమతి తీసుకుని దర్నా చేసేందుకు వచ్చారని అసలు అధికార పార్టీకి చెందిన నాయకులు దర్నా చేయడానికి సిగ్గుండాలంటూ రసమయి విమర్శలు చేశారు. సొంత ఊరు పచ్చునూరులో ఎన్ని ఇండ్లిచ్చిండో ఎమ్మెల్యే చెప్పాలని కాంగ్రెస్ కార్యకర్తకు సంభందించిన ఇందిరమ్మ ఇళ్లు పొందిన వ్యక్తి ఇదివరకే డబుల్ బెడ్ రూంకు ముగ్గు ఎలా పోశాడంటూ ప్రశ్నిస్తూ ఇది వాస్తవమని ఎమ్మెల్యే అక్రమాలకు బెదిరింపులకు భయపడేది రసమయి కాదన్నారు.ఎమ్మెల్యేగా 500మందికి పైగా డబుల్ బెడ్ రూంలు ఇచ్చానని అందులో చాలా మంది ఎమ్మెల్యే వెంట తిరిగే కార్యకర్తలు కూడా ఉంటున్నారని, 146 గ్రామాల్లో గ్రామసభలు పెట్టి అర్హులైనోళ్ళకు ఎంతమందికి ఎమ్మెల్యే ఇళ్ళు ఇచ్చిండో చెప్తే ముక్కు భూమి రాస్తానంటూ సవాల్ చేశారు.మంత్రి పదవి ఇవ్వకున్నా నియోజకవర్గానికి 10వేల ఇండ్లు ఇవ్వమని ముఖ్యమంత్రిని అడిగే దమ్ము ఎమ్మెల్యేకు ఉందా అంటూ ప్రశ్నించారు.ఇండ్ల జాబితాలో బిఆర్ఎస్ కు చెందిన వాళ్ళను గుర్తించి పేరును తీయించి వాటిని అమ్ముకున్నారని ఎమ్మెల్యే ఇసుకను అమ్ముకుంటుంటే కార్యకర్తలు ఇండ్లను అమ్ముకుంటున్నారని ఇసుకలారీలను విడిపించడంలో ఉన్న శ్రద్ధ పేదోళ్ళకు ఇండ్లివ్వడంలో ఎందుకు లేదో



చెప్పాలన్నారు.బేషరతుగా ఇప్పటి వరకు ఇచ్చిన ఇండ్లపై సమీక్ష నిర్వహించి లేనివారికి ఇండ్లను ఇవ్వాలని లేదంటే నియోజకవర్గంలోని ఏ ఒక్క ఊరిలో ఎమ్మెల్యే కవ్వంపల్లి అడుగు పెట్టకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు జీవి రామకృష్ణారావు, సిరిసిల్ల మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు,కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆమె చూపు ఇద్దరికి వెలుగులు..!

### - ఆత్మహత్య చేసుకున్న మహిళా నేత్రాలు దానం
### - నేత్రదాత కుటుంబాన్ని అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించిన పెసరు అనూష చూపు మాత్రం సజీవంగా ఉంది. గురువారం ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు పుట్టడు దుఃఖంలో ఉన్న.. ఇద్దరు అందులకు చూపులు ప్రసాదించడానికి దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రగతి నగర్ కు చెందిన అనూష ఈనెల 23న గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. చికిత్స కోసం ఆమెను గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా, ఆమె బుధవారం మరణించింది. అనూష భర్త మరో మహిళతో సంబంధం పెట్టుకోవడమే కాకుండా, అదనంగా 2 లక్షల కట్నం ఇవ్వాలంటూ భర్త అత్తమామలు వేధింపులకు గురిచేస్తుండడంతో, మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం మృతురాలి తల్లిదండ్రుల అంగీకారంతో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు ఆధ్వర్యంలో, ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతురాలు నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు తరలించారు. యుగంలో కూడా ఇద్దరు అందులకు చూపులు ప్రసాదించడానికి సహకరించిన వృద్ధురాలు తల్లిదండ్రులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు. అనూష అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

## మైనారిటీ గురుకుల కళాశాల రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం అభినందనీయం



**కళాశాల ప్రిన్సిపల్ ఇంతియాజ్ అలీ కృషి మరువలేనిది –జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి: కిరణ్ గౌడ్**
**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/జూన్ 26/ అక్షరంన్యూస్/**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలోర్యాంకులుసాధించడం అభి నందనీయమని జిల్లా మైనారిటీసంక్షేమ అ ధికారి కిరణ్ గౌడ్ అన్నారు విద్యార్థులకుఅ న్ని రకాలుగా తన సహకారాన్ని ప్రోత్సాహా న్ని అందిస్తూ ప్రైవేటు కళాశాలలకు ధీటు గారాష్ట్రస్థాయిలో కామారెడ్డి మైనారిటీ క ళాశాల విద్యార్థులు మంచిఫలితాలను సా ధించడానికి కృషి చేసిన కళాశాల ప్రిన్సిప ల్ ఇంతియాజ్ అలీ కృషి మరువలేనిదని అన్నారు గురువారం ఆయన మైనారిటీ క ళాశాలను సందర్శించారు కళాశాలలోని త రగతి గదులను వంటశాలను డామెంటరీ రూమ్ కళాశాల పరిసరాలను పరిశీలించిన ఆయన తన సంతృప్తి వ్యక్తంచేశారు విద్యా ర్థులతో కలిసిమధ్యాహ్న భోజనంలో పాల్గొ న్నారు అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు పుస్తకాలు భోజన సామాగ్రిని ప్రి న్సిపల్ తో కలిసి అందజేశారుఈ సందర్భం గా ఆయనమాట్లాడుతూ ప్రభుత్వం గురు కులాల ద్వారా అందిస్తున్న ఉచిత విద్యను మైనార్టీ విద్యార్థులుసద్వినియోగం చేసుకో వాలనికష్టపడిఇష్టంగాచదివిఉన్నత స్థాయి కి ఎదగాలని విద్యార్థులకు సూచించారు క ళాశాల ప్రిన్సిపల్ సిబ్బందితో కలిసి కళాశా ల ఆవరణలో మొక్కలనునాటారుఈకార్య క్రమంలో కళాశాల అధ్యాపక బృందం బోధ నేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జూలై 9 సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు పాల్గొనాలి

### ఎన్టిపిసి కాంట్రాక్టు, పర్మినెంట్ కార్మికులు ఈ సమ్మెలో ముందుండి నాయకత్వం వహించాలని కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ పిలుపు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి యాజమాన్యానికి జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా నాలుగు యూనియన్ల జాయింట్ యాక్షన్ కమిటీ గురువారంసమ్మె నోటీసు జారీ చేసింది. ఈ నోటీసును ఏఐటియూసీ, హెచ్ఎంఎస్, టీయూసీఐ, బిఆర్ఎస్, గోదావరి యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ నేతలు మాట్లాడుతూ – దేశంలో అత్యవసర పరిస్థితికన్నా దారుణంగా మోడీ పాలన కొనసాగుతోంది.– శతాబ్దకాలంగా కార్మికులు సాధించిన హక్కులను ప్రభుత్వం తుంగలో తొక్కుతోంది.–కార్మిక కోడ్ పేరుతో 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, బడా సంస్థలకు అనుకూలంగా కొత్త చట్టాలు తేవడం జరిగింది.– 8 గంటల పని వ్యవస్థను రద్దు చేసి, 12 గంటల కూలీ వ్యవస్థను అమలు చేయాలని కుట్రలు జరుగుతున్నాయి.– దేశంలో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో మే 20న జరగాల్సిన సమ్మెను జూలై 9కు వాయిదా వేయవలసి వచ్చింది.ఈ నేపథ్యంలో జూలై 9 సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఎన్టిపిసి కాంట్రాక్టు, పర్మినెంట్ కార్మికులు అగ్రభాగాన నిలబడి సమ్మెకు నాయకత్వం వహించాలని కోరారు.ఈ సమావేశంలో – ఏఐటియూసీ: ఆర్. లక్ష్మణ్– హెచ్ఎంఎస్: డి. సత్యం– టీయూసీఐ: పుల్లూరి నాగభూషణం– బిఆర్ఎస్: చింతల సత్యం– గోదావరి యూనియన్: రాజమల్లయ్య తదితరులు కూడా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లిపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం...

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్

**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 26 (అక్షరం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీపై, ఎమ్మెల్యే కవ్వంపల్లిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టే పనులు మానుకోవాలంటూ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ కాంగ్రెస్ మండలాద్యక్షుడు బండారి రమేష్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ను హెచ్చరించారు. గురువారం మానకొండూర్ మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయంటూ బిఆర్ఎస్ నిర్వహించిన దర్నా ముగిసిన అనంతరం బండారి రమేశ్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ ....కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి అక్కసుతో ఆదారాల్లేని ఆరోపపణలపై బిఆర్ఎస్ దర్నా కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.రసమయి ఆరోపణలకు స్పందించిన ప్రభుత్వ పథకాల లబ్దిదారులే తాము ఎవరికి డబ్బులు ఇచ్చి లబ్దిపొందామో రసమయిని ప్రశ్నించేందుకు వెళుతున్నామని తమ వెంట రావాలని కోరితే వచ్చామేకానీ వాళ్ళ దర్నాను చెడగొట్టేందుకు కాంగ్రెస్ శ్రేణులు రాలేదన్నారు.ప్రతీ గ్రామంలో లబ్దిదారులతో రచ్చబండ ఏర్పాటు చేస్తామని రచ్చబండకు వచ్చి తాను చేసిన ఆరోపణలు వాస్తవాలని నిరూపించుకోవాలని సూచిస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజల్లో ఉన్న విలువ కూడా పోతుందని రసమయిని హెచ్చరించారు.పది సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేగా నిజమైన అర్హులకే ఏదీ ఇవ్వక తమరు చేసిన నిర్వాకం వల్లే 42వేల మంది లబ్దిదారులు తయారైయ్యారని, రసమయి




సక్రమంగా ఇళ్ళిస్తే ఇంతమంది ఎందుకు ఉండేవారని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు విడుతల వారిగా తప్పకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను ఇస్తుందన్నారు.పార్టీలు చూడకుండా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపిక చేసిన లబ్దిదారుల్లో బిఆర్ఎస్ కు చెందిన వాళ్ళు కూడా ఉన్నారని ఇది కాంగ్రెస్ పార్టీ సంస్కారమని నిజమైన లబ్దిదారులకే పథకాలు అందేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దీమా వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీపై, ఎమ్మెల్యే కవ్వంపల్లిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టే పనులు మానుకోవాలని రసమయి బాలకిషన్ ను మండల కాంగ్రెస్ పక్షాన బండారి రమేశ్ గౌడ్ హెచ్చరించారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, మాజీ మండలాద్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు,చింతల లక్ష్మారెడ్డి,కొత్త తిరుపతి రెడ్డి,గోపు మల్లారెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### ఎస్సై డి, నరేష్




**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)జూన్ 26**
:విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో నడవాలని ఎస్ఐ డి.నరేష్ సూచించారు. మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలు తదితర అంశాలపై గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఎస్ఐ డి.నరేష్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగంతో యువకుల జీవితాలు నాశనం అవుతున్నాయని. యుక్త వయస్సులో వివిధ అం శాల పట్ల ఆకర్షితులు అవుతారని, చెడు అలవాట్లకు బానిసలు కాకుండా, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవడానికి విద్యార్థులు చెడు, మంచిని గ్రహించి ముందుకు వెళ్లాలన్నారు. చదువులో మంచి ప్రతిభ కనబరచి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు చట్టాలు. పలు అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు పాఠశాల నుండి బస్టాండు చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యయుడు భారత రవిందర్, ఏఎస్ఐ కట్టమల్లు, ట్రైనీ ఎస్సీలు సోని, మనీషా. హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి, కానిస్టేబుళ్లు కిరణ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు





# కొత్తిమీర జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే లాభాలు

కొత్తిమీరను మనం రోజూ చేసే వంటల్లో వేస్తుంటాం. కూరల్లో ఎక్కువగా కొత్తిమీరను చివర్లో అలంకరణ కోసం వేస్తారు. కానీ ఆరోగ్య ప్రయోజనాలను అందించడంలో కొత్తిమీరను మించింది లేదని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. కొత్తిమీర మనకు అనేక లాభాలను అందిస్తుంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు కొత్తిమీరలో ఉంటాయి. కొత్తిమీరను రోజూ ఉదయం పరగడుపునే జ్యూస్‌లా తయారు చేసి తాగాలని, దీంతో ఎంతో మేలు కలుగుతుందని చెబుతున్నారు. కొత్తిమీరలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు సి, ఎ, ఇలతోపాటు పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు.

కొలెస్ట్రాల్‌కు చెక్..కొత్తిమీర ఆకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తుంది. కొత్తిమీరలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి పలు రకాల బ్యాక్టీరియా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. కొత్తిమీర జ్యూస్‌ను తాగితే సీజనల్ వ్యాధులను తగ్గించుకోవచ్చు. దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీర జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే సేవిస్తుంటే శరీరంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. కొత్తిమీరలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ అవుతుంది. హైబీపీ ఉన్నవారికి కొత్తిమీర జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది.

దయాబెటిస్ ఉంటే..కొత్తిమీర జ్యూస్‌ను సేవించడం వల్ల జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణ శక్తిని మెరుగు పరుస్తాయి. అజీర్తిని తగ్గిస్తాయి. గ్యాస్, కడుపు ఉబ్బరం, పొట్టలో ఉండే అసౌకర్యం తగ్గిపోతాయి. కొత్తిమీర ఆకుల్లో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు జీర్ణ వ్యవస్థలో ఉండే చెడు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో విరేచనాలు తగ్గుతాయి. అలాగే మలబద్దకం నుంచి కూడా బయట పడవచ్చు. షుగర్ ఉన్నవారికి కూడా ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. దీన్ని రోజూ తాగితే ఇన్సులిన్ సరిగ్గా ఉత్పత్తి అవడంతోపాటు శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ సమస్య ఉన్నవారు రోజూ కొత్తిమీర జ్యూస్‌ను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

చర్మ కాంతికి..కొత్తిమీరలో విటమిన్లు ఎ, సి, ఇ, కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగు పరుస్తాయి. కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. కొత్తిమీర జ్యూస్‌ను సేవించడం వల్ల చర్మం సైతం ఆరోగ్యంగా ఉంటుంది. కణాలు డ్యామేజ్ అవకుండా సురక్షితంగా ఉంటాయి. దీని వల్ల చర్మ కాంతి పెరుగుతుంది. సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. కొత్తిమీర ఆకుల్లో ఉన్న యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు చర్మ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. చర్మంపై ఉండే వాపులను పోయేలా చేస్తాయి. దీంతో మొటిమలు, దద్దుర్లు, ఇతర చర్మ సమస్యలు తగ్గుతాయి. కొత్తిమీర ఆకుల్లో ఉండే క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా కొత్తిమీర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కనుక ఈ జ్యూస్‌ను సేవించడం మరిచిపోకండి.

# పచ్చి బఠానీలను లైట్ తీసుకోకండి.. వీటితో కలిగే లాభాలు



పచ్చి బఠానీలను చాలా మంది పలు రకాల వంటకాల్లో వేస్తుంటారు. ఎక్కువగా మసాలా వంటకాల్లో వీటిని ఉపయోగిస్తారు. అయితే వీటిని చాలా మంది చాలా తేలిగ్గా తీసుకుంటారు. కానీ పోషకాహార నిపుణులు మాత్రం దీన్ని సూపర్ ఫుడ్ అని చెబుతున్నారు. ఎందుకంటే పచ్చి బఠానీల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి కాబట్టి. పచ్చి బఠానీలను తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని అంటున్నారు. వీటిల్లో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం జరగకుండా అడ్డుకోవచ్చు. అలాగే విటమిన్ కె ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయం చేస్తుంది. ఈ విటమిన్ పచ్చి బఠానీల ద్వారా మనకు కావల్సినంత లభిస్తుంది.

కంటి ఆరోగ్యానికి..పచ్చి బఠానీల్లో విటమిన్ సి కూడా అధికంగానే ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలు రాకుండా రక్షిస్తుంది. వీటిల్లో అధికంగా ఉండే విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పచ్చి బఠానీల్లో అనేక రకాల బి విటమిన్లు కూడా ఉంటాయి. ప్రధానంగా థయామిన్, నియాసిన్, ఫోలేట్ వంటి విటమిన్లు ఉంటాయి. ఇవి మన శరీర మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. పచ్చి బఠానీల్లో మాంగనీస్, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, పొటాషియం వంటి మినరల్స్ కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవన్నీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి.

నాన్ వెజ్ తినలేకపోతే..నాన్ వెజ్ తినలేని వారికి పచ్చి బఠానీలు మంచి ఆహారమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే వీటిల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు ఉంటాయి. ఇవి శాకాహారులకు కావల్సిన ప్రోటీన్లను అందిస్తాయి. ఒక కప్పు పచ్చి బఠానీలను ఉడకబెట్టి తింటే సుమారుగా 9 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. ఇది చికెన్, మటన్ ద్వారా లభించే ప్రోటీన్లకు సమానం. కనుక నాన్ వెజ్ తినని వారు పచ్చి బఠానీలను తింటే ప్రోటీన్లను పొంది తద్వారా శక్తివంతంగా మారవచ్చు. పచ్చి బఠానీల్లో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఒక కప్పు ఉడకబెట్టిన పచ్చి బఠానీలను తింటే సుమారుగా 8 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.

గుండె ఆరోగ్యానికి..పచ్చి బఠానీల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువగా ఉంటుంది. కనుక వీటిని తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా వీటిలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు పచ్చి బఠానీలను తింటే మేలు జరుగుతుంది. షుగర్ లెవల్స్ ఎల్లప్పుడూ అదుపులో ఉంటాయి. పచ్చి బఠానీలను తినడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా సైతం మెరుగు పడుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. పచ్చి బఠానీల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా పచ్చి బఠానీలతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## రోజూ ఉలవలను తినడం మరిచిపోకండి.. వీటితో కలిగే లాభాలు తెలిస్తే వెంటనే తింటారు..!



మన పూర్వీకులు తినే ఆహారం అప్పట్లో చాలా భిన్నంగా ఉండేది. వారు బలవర్ధకమైన ఆహారం తినేవారు. అందుకనే 60 లేదా 70 ఏళ్లు వచ్చే వరకు కూడా చురుగ్గా పనిచేసేవారు. వారి ఆయుర్దాయం కూడా ఎక్కువగానే ఉండేది. అలా వారు తిన్న ఆహారాల్లో ఉలవలు కూడా ఒకటి. ఉలవలు అంటే గుర్రాలకు పెట్టే ఆహారంగా భావిస్తారు. కానీ ఉలవలను మనం కూడా తినవచ్చు. మన బామ్మలు ఉలవలతో చారు తయారు చేసి తాగేవారు. ఉలవలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. ఉలవల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు ఎంతో మేలు చేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉలవలు చాలా బలవర్ధకమైన ఆహారమని వారు అంటున్నారు.

బరువు తగ్గేందుకు..ఉలవల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఉలవల్లో వాటి బరువులో సుమారుగా 24 శాతం మేర ప్రోటీన్లు ఉంటాయి. కనుక ఇవి చాలా బలాన్ని ఇస్తాయి. నాన్ వెజ్ తినని వారు ప్రోటీన్ల కోసం ఉలవలను ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఉలవల్లో ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఉలవలను తినడం వల్ల ప్రోటీన్లు, ఫైబర్ రెండింటినీ పొందవచ్చు. దీంతో ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఆహారం తక్కువగా తింటారు. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. మలబద్దకం తగ్గుతుంది. పేగుల్లో మలం సరిగ్గా కదులుతుంది. దీంతో విరేచనం సాఫీగా అవుతుంది.

కిడ్నీల ఆరోగ్యానికి..ఉలవల్లో డైయురెటిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని రోజూ తింటే శరీరంలో అధికంగా ఉండే నీరు మూత్రం ద్వారా బయటకు పోతుంది. బరువు తగ్గుతారు. శరీరంలోని టాక్సిన్లు, ఇతర వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. దీంతో కిడ్నీలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. మూత్రం ధారాళంగా వస్తుంది. మూత్రాశయ సమస్యలు, ఇన్‌ఫెక్షన్ తగ్గుతాయి. ఉలవల్లో ఉండే పలు రకాల సమ్మేళనాల వల్ల కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా చూసుకోవచ్చు. కిడ్నీ స్టోన్లు ఉన్నా కూడా అవి కరిగిపోయేలా చేస్తాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.

డయాబెటిస్ సమస్యకు..ఉలవల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తుంది. దీంతో దయాబెటిస్ అదుపులో ఉంటుంది. కనుక షుగర్ ఉన్నవారు నిరభ్యంతరంగా ఉలవలను తినవచ్చు. అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి శరీరంలో వేడిని పుట్టిస్తాయి. మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఉలవల్లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీని కారణంగా కణాలకు జరిగే నష్టాన్ని నివారించవచ్చు. గుండె జబ్బులు, క్యాన్సర్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా ఉలవలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## రోజుకు మన శరీరానికి అసలు ఐరన్ ఎంత అవసరం..? ఐరన్ ఉన్న ఆహారాలు ఏమిటి..?

మన శరీరానికి రక్తం ఇంధనం లాంటిదన్న విషయం అందరికీ తెలిసిందే. అందులోనే కణాలకు కావల్సిన శక్తి ఉంటుంది. అవయవాల పోషణకు సంబంధించిన పోషకాలు కూడా ఉంటాయి. రక్తాన్ని పరీక్షించే మనకు ఉన్న వ్యాధులను వైద్యులు నిర్ధారిస్తారు. అందువల్ల రక్తం చాలా ముఖ్య పాత్ర పోషిస్తుంది. అయితే ప్రస్తుతం చాలా మందిలో రక్తహీనత సమస్య వస్తోంది. దీన్నే అనీమియా అని కూడా అంటారు. శరీరంలో ముఖ్యంగా ఐరన్ లోపించడం వల్లే రక్తహీనత వస్తుంది. దీంతో తీవ్రమైన నీరసం, అలసట కలుగుతాయి. కనుక ఐరన్ ఉన్న ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి (ఐసీఎంఆర్) చెబుతున్న ప్రకారం వ్యక్తిని బట్టి రోజుకు తీసుకోవాల్సిన ఐరన్ పరిమాణం మారుతుంది.

ఎవరెవరికి ఎంత..?19 ఏళ్లకు పైబడిన పురుషులకి రోజుకు 8 మిల్లీగ్రాముల మేర ఐరన్ అవసరం అవుతుంది. అదే మహిళలకు అయితే 19 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారికి రోజుకు 18 మిల్లీగ్రాముల ఐరన్ అవసరం. అంటే పురుషుల కన్నా స్త్రీలకే ఎక్కువ ఐరన్ అవసరం అవుతుందన్నమాట. అలాగే 51 ఏళ్లు పైబడిన వారికి రోజుకు 8 మిల్లీగ్రాముల మేర ఐరన్ చాలు. గర్భంతో ఉన్న మహిళలకు రోజుకు 27 మిల్లీగ్రాముల మేర ఐరన్ కావాలి. బాలింతలకు రోజుకు 10 మిల్లీగ్రాముల వరకు ఐరన్ అవసరం అవుతుంది. 14 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న బాలురకు రోజుకు 11 మిల్లీగ్రాములు, బాలికలకు రోజుకు 15 మిల్లీగ్రాముల మేర ఐరన్ కావల్సి ఉంటుంది. చిన్నారులకు రోజుకు 7 మిల్లీగ్రాముల మేర ఐరన్ అవసరం అవుతుంది.

మాంసాహారు అయితే..ఐరన్ ఉన్న ఆహారాలను అధికంగా తీసుకోవడం వల్ల ఈ పోషక లోపం లేకుండా జాగ్రత్త పడవచ్చు. దీంతో రక్తం తయారవుతుంది. రక్త హీనత తగ్గుతుంది. ఐరన్ మనకు ఎక్కువగా మటన్, చికెన్, చేపలు, కోడిగుడ్ల ద్వారా లభిస్తుంది. మాంసాహారం తినే వారు అయితే వీటిని తరచూ తింటుంటే కావల్సినంత ఐరన్‌ను పొందవచ్చు. ఇక పప్పు దినుసుల్లోనూ ఐరన్ అధికంగా లభిస్తుంది. ముఖ్యంగా నల్ల శనగల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. అలాగే రాజ్మా, బ్లాక్ బీన్స్, సోయా బీన్స్‌లోనూ మనం ఐరన్‌ను పొందవచ్చు. ఆకుకూరల్లో పాలకూర చాలా ముఖ్యమైందిగా చెప్పబడుతుంది. దీని ద్వారా మనకు కావల్సినంత ఐరన్‌ను పొందవచ్చు. అలాగే మెంతి ఆకులు, మునగాకులు, తోటకూర, కొత్తిమీరలలోనూ ఐరన్ అధికంగానే ఉంటుంది.

వీటిని కూడా తినవచ్చు..గుమ్మడికాయ విత్తనాల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. రోజూ గుప్పెడు విత్తనాలను కాస్త వేయించి తింటే మంచిది. అలాగే నువ్వులను కూడా తినవచ్చు. బాదంపప్పు, జీడిపప్పు, పిస్తాను ఆహారంలో భాగం చేసుకున్నా కూడా ఐరన్‌ను పొందవచ్చు. అవిసె గింజల ద్వారా కూడా మనకు ప్రయోజనం కలుగుతుంది. ఐరన్ కోసం క్వినోవా, ఓట్స్, రాగులు, జొన్నలు, సజ్జలు, బ్రౌన్ రైస్ వంటివి తినవచ్చు. ఇవన్నీ రక్తం తయారయ్యేలా చేస్తాయి. రక్తహీనతను తగ్గిస్తాయి. అలాగే కిస్మిస్‌లు, డ్రై యాప్రికాట్స్, ఖర్జూరాలు, ప్రూన్స్ అనే పండ్లను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. బీట్‌రూట్, బ్రోకలీ, పొట్టుతో ఉన్న ఆలుగడ్డలు, పుట్టగొడుగులను కూడా ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. బెల్లం, పనీర్, డార్క్ చాకొలెట్ వంటి ఆహారాలను కూడా తినవచ్చు. అయితే ఐరన్ ఉన్న ఆహారాలను టీ, కాఫీలతో తీసుకోకూడదు. లేదంటే శరీరం ఐరన్‌ను గ్రహించలేదు. ఐరన్ ను అధికంగా శోషించుకోవాలంటే విటమిన్ సి ఉన్న ఆహారాలను తినాల్సి ఉంటుంది. దీంతో ఐరన్ లోపం నుంచి



## అధికారిని దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

- **ఎల్లారెడ్డి పట్టణ ఎస్ ఐ: బొజ్జ మహేష్**



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్ 26/ అక్షరంన్యూస్: అధికారిని దూషించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లుఎల్లారెడ్డి పట్ట ణ ఎస్ ఐ బొజ్జ మహేష్ తెలిపారు ఆయన తెలిపిన వివరాలప్రకారంమండలకేంద్రంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ ఈ నెల 25న తన కార్యాలయంలో విధుల్లో ఉండగా లింగంపేట మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన బేగరి సాయిలుకళ్యాణలక్ష్మిపథకానికి సంబంధించిన వి వాహ ధ్రువీకరణ పత్రంపై గెజిటెడ్ సంతకా నికై ఆయనకు కలిశాడు ధృవపత్రాలను త న సిబ్బంది పరిశీలించిన అనంతరం తాను సంతకంచేస్తానని సూచించగాఆయనపై అ సభ్య పదజాలంతో దూషించి విధులకు ఆ టంకం కలిగించాడు దీనిపై ఇంచార్జ్ ఎంపీ డీవో ప్రకాష్ పోలీసులకుఫిర్యాదుచేశారు ఆయనఫిర్యాదు మేరకుసాయిలుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు

## 24 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలు ఎంపిక చేయాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **గ్రామ పంచాయతీ లకు సోంత భవనాల నిర్మాణం పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి, జూన్-26: అక్షరం న్యూస్:

జిల్లాలోని 24 గ్రామపంచాయతీల భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలు ఎంపిక చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సమీకృత జిల్లా కలెక్టరెట్ లో గ్రామ పంచాయతీ లకు సోంత భవనాల నిర్మాణం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో 24 గ్రామాల్లో సొంత గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించాల్సి ఉందని, ఈ గ్రామాలలో జీపి భవనాల నిర్మాణానికి అనువైన భూములు ఎంపిక చేసి నివేదిక రేపటి వరకు అందించాలని కలెక్టర్ సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఆయా గ్రామాలలో ఉన్న గ్రామపంచాయితీ పరిధిలోనీ ప్రభుత్వ భూము లను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ సాంగ్ షూటింగ్...



కరీంనగర్/చిగురుమామిడి/జూన్ 26/అక్షరం న్యూస్

మనపల్లె మస్తి యూట్యూబ్ ఛానల్ సమర్పణలో రాఖీ సాంగ్ చిత్రీకరణ చేసినట్లు లిరిక్స్ రైటర్ సింగర్ అనపురం రమేశ్ గౌడ్ గురువారం తెలిపారు. రాఖీ సాంగ్ చిత్రీకరణ లో నటీనటులు కత్తెరపాక శ్రీనివాస్,రాధిక,రజిని,అనపురం రమేశ్ గౌడ్,రాధ,సరక్క,భవాని, సదానందం ,సరోజన,చైల్డ్ ఆర్టిస్టులు హిమశ్రీ,రీతు,అనుమిత సామెల్ లు నటించారు. అన్న చెల్లెళ్ళ బంధానికి ప్రతీక రాఖీ పండుగ అని,అన్న చెల్లెళ్ళ బంధాన్ని అద్దం పట్టినట్లు చూపించే విధంగా చిత్రీకరణ చేసినట్లు లిరిక్స్ రైటర్ అనపురం రమేశ్ గౌడ్ తెలిపారు. ఈ పాటకు డైరెక్షన్ కత్తెరపాక శ్రీనివాస్,డిఓపి,డి ఐ జీవన్ బట్టు,సింగర్స్ లావణ్య,సరక్క,అనపురం రమేశ్ గౌడ్,మ్యూజిక్ కాయి తోజు ప్రవీణ్ అందించారు. ఈ పాటను రాఖీ పండుగ ముందు మనపల్లే మస్తీ యూట్యూబ్ చానలో విడుదల చేయనున్నట్లు అనపురం రమేశ్ గౌడ్ తెలిపారు.

## బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా తన్నీరు రమేష్ బాధ్యతల స్వీకరణ



బెల్లంపల్లి,జూన్ 26( అక్షరం న్యూస్)

బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ గా తన్నీరు రమేష్ గురువారం రోజు బాధ్యతలను స్వీకరించారు. ఇదివరకు కమిషనర్ గా విధులు నిర్వహించిన శ్రీనివాసరావుకు మిర్యాల గూడ మున్సిపల్ కమిషనర్ గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో భూపాలపల్లి మున్సిపల్ లో మేనేజర్ గా బాధ్యతలను స్వీకరిస్తున్న తన్నీరు రమేష్ మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి పొంది బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ గా బదిలి అయ్యి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో నీ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్ కుమార్,చైతన్య ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం





**ఎస్సై దికొండ రమేష్**

ఓదెల/ పెద్దపల్లి జూన్ 26(అక్షరం న్యూస్) డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం డ్రెస్ గంజాయి నిర్మూలకు ప్రతి ఒక్కరు సహకరించాలని మత్తు పదార్థాలను తరిమికొడదాం ఆనందంగా ఉందాం. అని ఉపాధ్యాయులతో రాలి నిర్వహించిన ఎస్సై ది కొండ రమేష్గురువారంఓదెల మోడల్ స్కూల్, హై స్కూల్, కస్తూర్బా విద్యార్థులతో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా భారీ ఎత్తున విద్యార్థులతో పొత్కపల్లి పోలీసుల ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు

ఈ సందర్భంగా ఎస్సై దికొండ రమేష్ మాట్లాడుతూ

మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజం కలిసి రావాలని "ఇది ఒక వ్యక్తిని చంపడమే కాదు, సమాజంలోని అన్ని రకాల సమస్యలకు దారితీస్తుంది. డ్రగ్కు నో చెప్పడంలో యువత అప్రమత్తంగా ఉండాలి మరియు బాధ్యతగా ఉండాలి" అని అన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించడం




తల్లిదండ్రులది మరియు ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని అన్నారు చుట్టూ జరుగుతున్న అనైతిక కార్యకలాపాల గురించి వారిలో అవగాహన పెంచాలి. డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల ప్రభావం ఇప్పుడు పల్లెప్రాంతాలకూ విస్తరించిందనీ,వీటి నుంచి యువతను కాపాడుకోవాలి" అని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు రవాణాకు సులభ మార్గాలనీ, విద్యార్థులు,యువత వీటికి బలవుతున్నారనీ, మత్తులో ఉన్న వ్యక్తి తన చర్యల్ని గుర్తించలేని స్థితికి చేరతాడనీ,ఈ అలవాటు అనేక ఆరోగ్య సమస్యలతో పాటు నేరపూరిత జీవితానికి దారితీస్తుందని అన్నారు.

అంతేకాకుండా సరదా కోసం అయినా డ్రగ్స్ వైపు అడుగు వేయకండనీ,ఇవి కేవలం వ్యక్తిని కాదు, కుటుంబాన్నీ నాశనం చేస్తాయనితెలిపారు. డ్రగ్స్‌కి బలైపోకుండా మీ భవిష్యత్తును కాపాడుకోనీ విజేతలుగా ఎదగండి" అంటూ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల విద్యాధికారి రమేష్, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓదెలలో పెద్దమ్మ బోనాల వేడుకల్లో బోనమెత్తిన మాజీ సర్పంచ్ ఆకుల

ఓదెల/ పెద్దపల్లి జూన్ 26 (అక్షరం న్యూస్)

ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి బోనాలను ఓదెల గ్రామంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మంద కొమురయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముదిరాజు మహిళలంతా బోనాలు ఎత్తి డప్పు సప్పులతో శివసత్తుల పూనకాలతో మాడవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి పెద్దమ్మతల్లి బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ అమ్మవారి బోనమెత్తి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దయవల్ల వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని పాడి పంటలు పుష్కలంగా పండి ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరడం జరిగిందని అన్నారు అమ్మలగన్న అమ్మ ఆ పెద్దమ్మ తల్లి దయ ప్రతి ఒక్కల మీద ఉండే ఎలాంటి కష్టాలు రాకుండా కాపాడే విధంగా చూడాలని



కోరడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి బోనాల సందర్భంగా ముదిరాజ్ సోదరులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు మరియు డైరెక్టర్లు ప్రజా ప్రతినిధులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలను విడనాడాలి...





**విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించిన పోలీసులు**

బెల్లంపల్లి, జూన్ 26( అక్షరం న్యూస్)

యువతమత్తు పదార్థాలను విడనాడి భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జల్యుద్దీన్ పేర్కొన్నారు .గురువారం రోజు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో పట్టణంలోని ప్రధాన రహదారి గుండా ర్యాలీని అంబేద్కర్ చౌరస్తా వద్ద వరకు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులతో గంజాయి తోపాటు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ అఫ్జల్యుద్దీన్ మాట్లాడుతూ గంజాయి తదితర మత్తుపదార్థాలకు బానిస కావద్దని సత్ప్రవర్తనతో మెలిగి విద్యనభ్యసించి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ మహేందర్ తాళ్ల గురజాల ఎస్సై రమేష్ ఏఎస్ఐలు అలీ, తిరుపతి తదితరుల తోపాటు విద్యార్థులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హాసన్,హుసేన్ త్యాగాల స్మారకార్థం మొహర్రం...




బెల్లంపల్లి/ జూన్ 26(అక్షరం న్యూస్)

హసన్, హుస్సేన్ అనే ముస్లిం వీరుల స్మారకార్థం శోక తప్త హృదయాలతో జరుపుకునే కార్యక్రమమే మొహర్రం. మొహర్రం అంటే ఇస్లాం మొదటి నెల.హసన్, హుస్సేన్ అనే ముస్లిం వీరుల స్మారకార్థం శోక తప్త హృదయాలతో జరుపుకునే కార్యక్రమమే మొహర్రం. ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో దీనిని జరుపుకుంటారు. పది రోజుల పాటు జరిగే కార్యక్రమాలలో ఇస్లాంకు సంబంధించిన ప్రవచనాలు, మహ్మద్ ప్రవక్త బోధనలు వినిపిస్తాయి. హిజ్రీ శకం ప్రకారం ముహర్రమ్‌ను మొదటి నెలగా పరిగణిస్తారు. చంద్రుడి కళల ఆధారంగా ఈ మాసానికీ, ఈ మాసంలోని పదవ రోజుకూ చాలా ప్రాముఖ్యం ఉంది. ఆ రోజును 'ఆఘూరా'అంటారు.అఘూరా గురించి ఎంతో మంది మహనీయులు ఎన్నో విషయాలు తెలియజేశారు.మొహర్రం నెల పదో రోజున పీర్లను ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సమయంలో పెద్దఎత్తున హజ్రత్ ఇమాం హుస్సేన్‌కు గుర్తుగా పంజా ప్రతిమలను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు. మొహర్రం అనేది వాస్తవానికి పండగ కాదు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం తొలి మాసాన్ని మొహర్రం నెలగా పిలుస్తారు. అయితే ఈ నెలలోని పదో రోజుకు ఓ ప్రత్యేకత ఉంది.

ఆయన ప్రతిపాదనలు తోసిపుచ్చి మహ్మద్ ప్రవక్త ధర్మం కోసం అన్యాయాలను, అక్రమాలను నిరసించారు. పాలితులు ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని, జనమంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. మహమ్మద్ ప్రవక్త మరణానంతరం హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్, హజ్రత్ అలీ, హజ్రత్ ఉమర్ సైతం సుపరిపాలన అందించారు. అయితే, వీరి తర్వాత వచ్చిన మావియా చక్రవర్తి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడు. అనంతరం యజీద్ తనను తాను ఖలీఫాగా ప్రకటించుకుని రాక్షస పాలన సాగించాడు. చెడు అలవాట్లకు బానిసైన యజీద్ ప్రజల్ని పీక్కుతినడం ప్రారంభించాడు. దీంతో అతడి దురాగతాలను హజ్రత్ హుస్సేన్ ఎదురించి ప్రజల పక్షాన నిలిచాడు.

శాంతి కోసం హుస్సేన్ చేసిన ప్రతిపాదనలను యజీద్ తోసిపుచ్చి యుద్ధం ప్రకటించాడు.మొహర్రం నెల ఒకటో రోజున ఇరాక్‌లో కర్బలా మైదానంలో యుద్ధం ప్రారంభమైంది.ఈ యుద్ధంలో యజీద్ సైన్యం హుస్సేన్ తో పాటు అతని కుటుంబ సభ్యులను చిత్రహింసలకు గురిచేసి మహిళలు,పసిపిల్లలను సైతం పాశవికంగా హతమార్చింది.మొహర్రం నెల 10వ రోజు సాయంత్రం నమాజ్ చేస్తున్న సమయంలో ఇమాం హుస్సేన్‌ను శత్రుసైన్యం చుట్టుముట్టింది. ప్రార్థనలో భాగంగా సజ్దా చేస్తున్న సమయంలో భూమిపై తల ఆన్చడంతో వెంటనే శత్రు సైన్యం హుస్సేన్ శిరస్సును ఖండించింది. హుస్సేన్ తలతో సైన్యం ఊరేగుతూ విజయోత్సవం జరుపుకుంటుంది.

## అప్పటి సంప్రదాయం

శత్రువుల చేతిలో 70 మంది వరకు మహమ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారు అమరులౌతారు. ఈ సందర్భంలో హజ్రత్ హుస్సేన్ ఆ తెగకు శాపం పెడతారు. ఈ తెగకు ఎప్పటికీ మోక్షం ఇవ్వొద్దని అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ప్రాణాలు విడుస్తాడు. యుద్ధానంతరం యజిద్ తెగకు చెందిన వారు పశ్చాత్తాపం చెంది ..దేవుడా మేం తప్పు చేశాం.. దైవ ప్రవక్త మహ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారిని మా చేతులతో హతమార్చాం.. కాబట్టి మమ్మల్ని మన్నించమని గుండెల మీద చేతులతో బాదుకుంటూ బిగ్గరగా ఏడుస్తూ నిప్పులపై నడుస్తారు.

అప్పటి నుంచి ప్రారంభమైన సంప్రదాయం నేటికీ కొనసాగుతోంది.మరోవైపు మహమ్మద్ ప్రవక్త కుటుంబానికి చెందిన వ్యక్తులు అమరులైన సందర్భంగా వారికి సంతాపంగా అరబ్ వాసులు రెండు రోజుల పాటు ఉపవాస దీక్ష పాటిస్తారు. మొహర్రం నెలలోని 10, 11 రోజుల్లో ఉపవాస దీక్ష పాటించడాన్ని ముస్లింలు పవిత్రంగా భావిస్తారు. మొహర్రం నెలలో ముస్లింలు తమ ఇళ్లలో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించరు. ఇస్లాంను వ్యాపింపజేసేందుకు తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన హజ్రత్ ఇమాం హుస్సేన్ కు సంతాపం తెలిపే ఉద్దేశంతో దీన్ని పాటిస్తారు.

వ్యాసకర్త, షఫీ మహమ్మద్, సీనియర్ జర్నలిస్ట్



# బెల్లంపల్లి నియోజకవర్గంలో అవినీతి రాజ్యమేలుతోంది





### మున్సిపల్ కార్యాలయం ఎదుట మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ధర్నా

బెల్లంపల్లి, జూన్ 26( అక్షరం న్యూస్)

బెల్లంపల్లినియోజకవర్గ వ్యాప్తంగా అన్ని రంగాలలోనూ అవినీతి రాజ్యమేలుతున్నదని బిఆర్ఎస్ పార్టీ మాజీఎమ్మెల్యే దుర్గంచిన్నయ్య ఆరోపించారు. గురువారం రోజు ఆయన మున్సిపల్ కార్యాలయం ఎదురుగా పార్టీ శ్రేణుల తో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని రంగాల్లో అవినీతి బాగా పెరిగి పోయిందని తెలిపారు.బెల్లంపల్లి నియోజకవర్గంలో కూడా ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నిక అయిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా అవినీతి హద్దు మీరిందని, ఎమ్మెల్యే అండదండలతో ఎమ్మెల్యే అనుచరులు అన్ని రంగాల్లో తీవ్రస్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన బెల్లంపల్లి కూరగాయలు మార్కెట్ సముదాయంలో స్టాళ్ల కేటాయింపులో కూడా అవినీతి జరిగిందని,అర్హులకు కేటాయించాల్సిన స్థళ్లను ప్రస్తుత ఎమ్మెల్యే అనుచరులు అక్రమంగా వారి కుటుంబసభ్యులకు, బంధువులకు ఇప్పించుకున్నారని తీవ్రంగా విమర్శించారు.ఈ విషయమై బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ కి ఫిర్యాదు చేయడానికి వచ్చిన తమను కార్యాలయంలోనికి వెళ్లకుండా కాంగ్రెస్ ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే పోలీస్ లతో అక్రమంగా అడ్డుకున్నారని, ప్రభుత్వ కార్యాలయంలోకి వెళ్లకుండాఅడ్డుకునే హక్కు పోలీసులకు ఎవరు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యల సమస్యల పరిష్కారం కోసం అధికారులను కలవడానికి వచ్చిన తమను అడ్డుకోవడం పోలీసులకు న్యాయం కాదని, అలాగే అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించొద్దని హెచ్చరించారు.అర్హులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వ అధికారులు కూడా కాంగ్రెస్పార్టీ కార్యకర్తల్లా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.బెల్లంపల్లి కూరగాయలు మార్కెట్ సముదాయ స్టాళ్ల కేటాయింపులో జరిగిన అవినీతికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు అనర్హులకు కేటాయించిన స్థళ్లను రద్దు చేసి వెంటనే అర్హులకు కేటాయించాలనిడిమాండ్ చేశారు. లేనిపక్షంలో చట్టపరంగా సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి అర్హులకు న్యాయం జరిగే వరకు బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తమనుకలవాలని,సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ప్రజల తరుపున పోరాటం చేస్తామని,అధికారంలో ఉన్నా,లేకున్నా అనునిత్యం ప్రజాసేవకు సంసిద్ధంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ,బెల్లంపల్లి మున్సిపల్ తాజామాజీ వైస్ చైర్మన్ సుదర్శన్, బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజశేఖర్,బెల్లంపల్లి మాజీ ఎంపీపీసుభా ష్ రావు, పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి సిఐటియు నాయకుల సమ్మె నోటీసు అందజేత



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్ 26/ అక్షరంన్యూస్: సిఐటియు నాయకుల ఆ ధ్వర్యంలో వచ్చే నెల జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో తాము పాల్గొంటున్నట్లు ఎల్లారెడ్డి సిఐటియు నాయకులు ఎల్లారెడ్డి మునిసి పల్ కమిషనర్ మహేష్ కుగురువారంసమ్మె నోటీసును అందజేశారుఈ సందర్భంగా వా రు మాట్లాడుతూశతాబ్దకాలంగాకార్మికవ ర్గంఅనేకత్యాగాలుపోరాటాలతో సాధించు కున్న 44 కార్మిక చట్టాలలోని 29 కార్మిక చ ట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి 4 లేబర్ కోడ్ లలోవిభజించి వాటిఅమలుకు తీవ్రం గా ప్రయత్నిస్తున్నదన్నారు కోడ్ లుగా అమ లు జరిగితే కార్మిక సంఘాలఏర్పాటు కష్ట తరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ కా ర్మిక సంఘం సిఐటియు అధ్యక్షుడు వేంక టేష్ నాయకులు మహేందర్ విజేందర్ వే ఖుగౌడ్ బట్టుమహేందర్ తుపాకుల సాయి లు డి కిషన్ తదితరులు పాల్గొన్నారు

# కన్నప్ప టీమ్‌కు విషెస్ చెప్పిన మనోజ్



భారీ అంచనాల మధ్య పాన్ ఇండియా మూవీగా విడుదలవుతున్న 'కన్నప్ప' చిత్ర బృందానికి సినీ నటుడు మంచు మనోజ్ శుభాకాం క్షలు చెప్పారు. సినిమా భారీ విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్‌వేదికగా పోస్ట్ పెట్టారు. 'కన్నప్ప' చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్. ఈ సినిమా కోసం నాన్న, ఆయన టీమ్ ఎన్నో ఏళ్లు ఎంతో శ్రమను, ప్రేమను పెట్టింది. ఇది బ్లాక్ బస్టర్ హిట్ కావాలని ప్రార్థిస్తున్నా. మా లిటిల్ ఛాంప్స్ అరి, వివి, అవ్రామ్‌ల అందమైన జ్ఞాపకాలను బిగ్ స్క్రీన్‌పై చూడాలని ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నా. తనికెళ్ల భరణిగారి జీవితకాల కల జీవం పోసుకుని, శు క్రవారం విడుదలకానుండటం సంతోషంగా ఉంది. మంచి మనసున్న ప్రభాస్‌గారు, లెజెండరీ నటులు మోహన్‌లాల్ గారు, అక్షయ్‌కుమార్ గారు, ప్రభుదేవా గారు ఇలా ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. వీళ్లంతా ఈ సినిమా కోసం చేసిన సాయం, చూపించిన ప్రేమ, నమ్మకం ఎంతో గొప్పవి. ఎప్పుడెప్పుడు సినిమా చూద్దామా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఈ ప్రయాణానికి ఆ పరమేశ్వరుడి ఆశీ స్సులు, ప్రేమ ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. మంచు మనోజ్ పెట్టిన పోస్టులో ఎక్కడా కూడా తన సోదరుడు, 'కన్నప్ప' కథా నాయకుడు మంచు విష్ణు పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం.

# ఎన్టీఆర్, హృత్రిక కాంబో

## వార్-2 కౌంట్ డౌన్ స్టార్ట్

హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2' అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. కియారా అడ్వాణీ కథానాయిక. ఈ స్పై థ్రిల్లర్ కోసం సినీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరో 50 రోజుల్లో ఇది విడుదల కానున్న నేపథ్యంలో చిత్రబృందం కౌంట్‌డౌన్ మొదలుపెట్టింది. సినిమాలోని ప్రధాన నటీనటుల సరికొత్త పోస్టర్లను సోషల్‌మీడియాలో పంచుకుంది. ఈ ప్రచార చిత్రాలను అభిమానులతో పంచుకున్న ఎన్టీఆర్.. 'బెట్ కాస్తున్నా.. ఇలాంటి వార్‌ను మీరెప్పుడూ చూసి ఉండరు. కౌంట్‌డౌన్ మొదలుపెట్టండి' అని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న స్పై యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఆరో చిత్రమిది. 2019లో విడుదలైన 'వార్'కు కొనసాగింపుగా ఇది రూపొందుతోంది. ఆగస్టు 14న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఈ సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ చిత్రాన్ని ఉద్దేశించి దర్శకుడు అయాన్ ముఖర్జీ ఇటీవల స్పందించారు. 'వార్'కు కొనసాగింపుగా వస్తోన్న చిత్రం కావడంతో 'వార్ 2' విషయంలో నాపై ఎంతో బాధ్యత ఉంది. ఇది నాకు దొరికిన గొప్ప అవకాశంగా భావిస్తున్నా. ఇలాంటి భారీ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు ఆనందిస్తున్నా. ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలను దృష్టిలో ఉంచుకొని దీనిని భారీ స్థాయిలో తీర్చిదిద్దుతున్నా' అని చెప్పారు. 'వార్ 2'కు సంబంధించిన సాంగ్ చిత్రీకరణలో భాగంగా గురువారం ఎన్టీఆర్ ముంబయి చేరుకున్నారు. ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో ఆయన్ని ఫొటోగ్రాఫర్లు క్లిక్ మనిపించారు. ఈక్రమంలో ఆయన చేతిలోని 'మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్' పుస్తకం అందరి దృష్టినీ ఆకర్షించింది.

## అర్బన్ ఫారెస్టుల అభివృద్ధికి కృషి

**పచ్చదనం కోసం ప్రత్యేక కార్యాచరణ**



హైదరాబాద్,జూన్26 హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌లను అభివృద్ధి చేస్తున్నారు. పచ్చదనంలో భాగంగా పార్కులకు మహర్దశ కలుగనుంది. హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ పార్కులు గా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. నగరం చుట్టూ వివిధ ప్రాంతాల్లో 189 అర్బన్ ఫారెస్ట్ బ్లాక్ లు ఉండగా, 45 బ్లాక్ లను పార్కులుగా అభివృద్ధి చేస్తున్నామని, వీటిలో 17 పార్కులు పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. దశల వారీగా వీటిని అభివృద్ధి చేస్తామంటున్నారు. అర్బన్ ఫారెస్ట్?పార్కులను అభివృద్ధి చేయడం వల్ల ప్రజలకు విహార కేంద్రాలుగా ఉపయోగపడతా యని, ఫ్యామిలీతో వెళ్లి గడపడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే నగరంలో పచ్చదనం పెంచడంపై హెచ్ఎండీఏ దృష్టి పెట్టింది. ముఖ్యంగా ఔటర్ రింగ్‌రోడ్, నేషనల్‌హైవేస్, ట్రిపుల్ ఆర్‌వరకు ఆయా ప్రాంతాల్లో పచ్చదనాన్ని విస్తరించేందుకు ప్రణాలిక సిద్ధం చేసింది. త్వరలో నిర్వహించనున్న వనమహోత్సవంలో భాగంగా 4.5 కోట్ల మొక్కలు నాటాలని అర్బన్ ఫారెస్టీ ఆఫీసర్లు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గతేడాది వనమహోత్సవం కింద 6.8 కోట్ల మొక్కలు నాటామని, ఇది మంచి ఫలితాలు ఇవ్వడంతో ఈసారి 4.5 కోట్ల మొక్కలు నాటాలని నిర్ణయించినట్టు చెబుతున్నారు. వన మహోత్సవం కోసం 42 హెచ్ఎండీఏ నర్సరీల్లో వివిధ రకాలకు చెందిన 5 కోట్ల మొక్కలు పెంచుతున్నట్టు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు పంపిణీ కార్యక్రమాల్లో బల్దియా, టీజీఐఐసీ, ఎఫ్డీసీ, మెట్రోరైల్ వంటి సంస్థలను భాగస్వామ్యం చేయనుంది. వన మహోత్సవం కోసం కోర్ అర్బన్ ఏరియాలతో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రతి సంవత్సరం 5 నుంచి 6 కోట్ల మొక్కలను పెంచుతున్నట్టు హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్టీ అధికారులు స్పష్టం చేశారు. ఇందులో స్థానిక జాతులతో పాటు, వివిధ రకాల పూలు, అటవీ మొక్కలు, పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు ఉన్నాయంటున్నారు. ఇండ్లలో పెంచుకునే పూల మొక్కలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ మెడకు బిసి రిజర్వేషన్ల ఉచ్చు

**అమలు చేయడం ఎలా అన్నదే ప్రధాన సమస్య**

**పార్టీపరంగా, ప్రభుత్వ పరంగా చర్చలు**

హైదరాబాద్,జూన్26( స్థానిక ఎన్నికలు మూడు నెలల్లోగా నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశించడంతో బిసి రిజర్వేషన్లు లేకుండా ముందుకు వెళ్లడం కుదరని పనిగా కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లపై విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కుటగణన చేశామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వానికి అమలు పెద్ద సవాల్ కానుంది. కేంద్రం అమలు చేయకుండా బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పార్టీపరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడంపై రాష్ట్ర ప్రభుత్వం ఆశలు పెట్టుకున్నది. దీనిని మిగతా పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది కూడా ముఖ్యమే. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో చర్చలు జరుపుతున్నారని సమచారం. కు ఈ మేరకు కాగ్రెస్ శ్రేణులు కూడా సంకేతాలిచ్చారు. మరోవైపు హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఇదే విషయాన్ని చెప్పారు. పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంపై త్వరలోనే పీసీసీ స్థాయిలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రిజర్వేషన్ల ఖరారుకు హైకోర్టును సర్కారు నెల రోజులు, ఆ తర్వాత ఎన్నికల నిర్వహణకు ఈసీ రెండు నెలల సమయం అడిగాయి. దీనిని దృష్టిలో ఉంచుకొనే స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు 3 నెలల గడువును నిర్దేశించింది. ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ బీసీ బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం రాకున్నా.. నేరుగా రిజర్వేషన్లు ప్రకటిస్తే కోర్టులు అడ్డుకున్నా.. నెలరోజుల గడువు మించిపోయే అవకాశం

ఉన్నది. ఈ నేపథ్యంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి చేయడం, కాదనుకుంటే నేరుగా కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. 22 నుంచి 23 శాతం చట్టపరంగా, మరో 20 శాతం పార్టీపరంగా జనరల్ స్థానాల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని భావిస్తున్నట్లు సాచారం. 42 శాతం స్థానాలను బీసీలకు కేటాయిస్తే అనివార్యంగా మిగిలిన పార్టీలు కూడా బీసీలకు అదేస్థాయిలో రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా తాము అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని, తర్వాత కేంద్రంపై ఒత్తిడి కొనసాగించవచ్చనేది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనగా కనిపిస్తున్నది. అయితే ఇది ఎలా సాధ్యమన్నది కూడా ప్రశ్నే. పార్టీ కూడా దీనిపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

# శరవేగంగా పెద్ది షూటింగ్

**త్వరలో జాయిన్ కానున్న జాన్వీ**





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కాంబోలో వస్తున్న సినిమా పెద్ది. మైత్రీ మూవీ మేకర్స్ గర్వంగా సమర్పించగా సుకుమార్ రైటింగ్స్ తో కలిసి వృద్ధి సినిమాస్ బ్యానర్ పై సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. స్పోర్ట్స్ ప్రధాన అంశంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను బుచ్చి బాబు భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నాడు. రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ను హీరోయిన్ గా నటిస్తోంది. ఆ మధ్య రిలీజ్ చేసిన పెద్ది ఫస్ట్ గ్లిమ్స్ ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో చెప్పక్కర్లేదు. మరోవైపు ఈ సినిమా షూటింగ్ ను చక చక చేసేస్తున్నారు. కొంత కాలంగా హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్స్ మధ్య యాక్షన్ సీన్స్ ఫినిష్ చేసారు. అలాగే టాకీ పోర్షన్ సీన్స్ కూడా చేస్తున్నారు. హీరోయిన్ జాన్వీ కపూర్ జూలై 12న పెద్ది షూటింగ్‌లో తిరిగి జాయిన్ కానుంది. ఆ సమయంలో జాన్వీపై కొన్ని కీలకమైన రొమాంటిక్ సన్నివేశాలు మరియు రెండు పాటలను షూట్ చేయబోతున్నారు. ఇంకా దాదాపు 40 రోజుల చిత్రీకరణ మిగిలి ఉంది. హైదరాబాద్ లో షూటింగ్ ముగించి ఈ నెలాఖరు నుంచి డిల్లీలో షూటింగ్ చేసేందుకు షెడ్యుల్ ఎ÷-లాన్ చేసారు. దాదాపు ఓ ఒక వారం పాటు అక్కడ కీలక సీన్స్ తీయబోతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆర్సీ 16కి సంబంధించిన వర్క్ మొత్తం ఆగస్టు లోపు ఫినిష్ చేయాలని టా÷-గ్గ÷ట్‌గా పెట్టుకున్నారట. ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న పెద్ది 2026 మార్చి 27 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది.

# నేడు ప్రేక్షకుల ముందుకు కన్నప్ప

**అద్భుతమైన చిత్రం అంటూ నిర్మాత కోన వెంకట్ కితాబు**

మంచు విష్ణు ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'కన్నప్ప' జూన్ 27న శుక్రవారం ప్రేక్షకుల ముందుకురానుంది. భారీ తారాగణంతో రూపొందిన ఈ చిత్రంపై మంచు విష్ణు, మోహన్‌బాబులు భారీ ఆశలు పెట్టుకున్నారు. భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ మూవీ నేటి తరానికి సందేశాత్మకం కావాలన్న ఆలోచనతో నిర్మించారు. ఇదిలావుంటే టాలీవుడ్ నిర్మాత కోన వెంకట్ రివ్యూ ఇచ్చారు. సినిమా కంటెంట్ తననెంతో ఆకట్టుకుందని పోస్ట్ పెట్టారు. 'కన్నప్ప' ముందుగానే చూడడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నాను. సినిమా కంటెంట్ ఆసక్తికరంగా ఉంది. ఇందులో ఆశ్చర్యపరిచే సన్నివేశాలు ఎన్నో ఉన్నాయి. చివరి అరగంట ప్రేక్షకులు మంత్ర ముగ్ధులవుతారు. ప్రభాస్ దీనికి ప్రత్యేక ఆకర్షణ. చివరి 20 నిమిషాల్లో విష్ణు అద్భుతంగా నటించారు. ప్రేక్షకులంతా ఆయన నటన గురించి కచ్చితంగా మాట్లాడుకుంటారు. ఎన్నో సంవత్సరాల తర్వాత మోహన్‌బాబు కూడా అందరికీ గుర్తుండిపోయే పాత్రలో కనిపించారు. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని.. ఈ కష్ట సమయంలో ఇండస్ట్రీకి మరిన్ని లాభాలు అందిస్తుందని ఆశిస్తున్నా' అని పోస్ట్ పెట్టారు.







విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా సిద్ధమైంది. దాదాపు పదేళ్లుగా ఆయన దీనికోసం వర్క్ చేశారు. ముకేశ్ కుమార్‌సింగ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో ఆయన టైటిల్ పాత్ర పోషించగా.. రుద్రగా ప్రభాస్, కిరాతగా మోహన్‌లాల్, శివుడిగా అక్షయ్‌కుమార్, పార్వతిగా కాజల్ అగర్వాల్ నటించారు. భారీ బ్జడెట్‌తో మోహన్‌బాబు దీన్ని నిర్మించారు. ఇందులో ఆయన మహదేవశాస్త్రిగా ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. 182 నిమిషాలు అంటే 3 గంటల 2 నిమిషాలు రన్‌టైమ్‌తో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.

# విభజన చట్టం మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు

**పదేళ్లయినా నేటికీ అమలు కాని నిర్ణయం**

**జనాభా లెక్కల తరవాతే డీలిమిటేషన్ ఛాన్స్**

న్యూఢిల్లీ,జూన్26 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి.ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. దీనిపైనా చంద్రబాబు ఒత్తిడి చేసే అవకాశం లేకపోలేదు. అయితే జనాభా గణన జరిగే వరకు వేచి చూస్తారని అంటున్నారు. జనభా లెక్కలు తేలాక ఎలాంటూ డీ లిమిటేషన్ జరగవచ్చని అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు.

# సూర్యకుమార్ యాదవ్ సర్జరీ సక్సెస్

**బంగ్లాదేశ్ టూర్‌కు దూరం కానున్న సూర్యకుమార్**



టీమిండియా క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్‌కు సర్జరీ పూర్తయింది. జర్మనీలో సూర్యకు స్పోర్ట్స్ హెర్నియాకు విజయవంతంగా సర్జరీ చేశారు డాక్టర్లు. దీని గురించి సూర్య కుమార్ యాదవ్ సోషల్ మీడియాలో ఆపరేషన్ తర్వాత ఒక ఫోటోను షేర్ చేస్తూ అప్‌డేట్ ఇచ్చాడు. 34 ఏళ్ల సూర్యకుమార్ యాదవ్ భారత క్రికెట్ జట్టుకు టీ20 కెప్టెన్‌గా సేవలు అందిస్తున్నాడు. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత బీసీసీఐ సూర్యకు టీ20 సారథ్య బాధ్యతలు అప్పగించింది.సూర్యకుమార్ యాదవ్ తన సోషల్ మీడియా అకౌంట్లో ఓ ఫోటోను షేర్ చేస్తూ, “లైఫ్ అప్‌డేట్, పొత్తికడుపు కుడి దిగువ భాగంలో స్పోర్ట్స్ హెర్నియాకు సర్జరీ పూర్తయింది. సర్జరీ సక్సెస్. ఇప్పుడు నేను కోలుకుంటున్నానని చెబుతున్నందుకు సంతోషంగా ఉంది. క్రికెట్ స్టేడయింలోకి సాధ్యమైనంత త్వరగా తిరిగి రావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను” అని రాసుకొచ్చాడు. భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఇంగ్లండ్‌లో పర్యటిస్తోంది. 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు పూర్తయింది. దీని తర్వాత టీమిండియా ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనలో వన్డే సిరీస్ ఆడుతుంది, ఆ తర్వాత టీ20 సిరీస్ ఆడుతుంది. మొదటి టీ20 ఆగస్టు 26న, చివరి మ్యాచ్ ఆగస్టు 31న షెడ్యూల్ చేశారు. సూర్య కుమార్ యాదవ్ ఈ పర్యటనకు వెళ్లే అవకాశం కనిపించడం లేదు. స్పోర్ట్స్ హెర్నియా ఆపరేషన్ తర్వాత కోలుకోవడానికి 6 నుంచి 12 వారాల వరకు సమయం పడుతుంది. పూర్తి ఆరోగ్యంతో సూర్య మళ్లీ బ్యాట్ పట్టాలంటే మూడు నెలలు టైం పట్టేలా ఉంది.టీ20లో తరువాత మేజర్ ఈవెంట్ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనుంది. భారత్, శ్రీలంకలో హైబ్రిడ్ మోడల్‌లో ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి– మార్చిలో నిర్వహించనుంది. ఇందులో మొత్తం 20 జట్లు తలపడతాయి. ఈ పొట్టి ప్రపంచ కప్‌లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ వ్యవహరించనున్నాడు. టీమిండియాకు లేటు వయసులో ఎంట్రీ ఇచ్చాడు. 30 ఏళ్ల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన సూర్యకుమార్ యాదవ్ 1 టెస్ట్, 37 వన్డేలు, 83 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. వన్డేలు, టీ20లలో అతను 773 రన్స్, 2598 పరుగులు చేశాడు. వన్డేలలో సూర్య 4 హాఫ్ సెంచరీలు సాధించాడు. వన్డే ఫార్మాట్లో ఒక్క సెంచరీ లేని సూర్య టీ20ల విషయానికి వస్తే ఈ ఫార్మాట్‌లో 4 సెంచరీలు బాదేశాడు. 21 టీ20 అర్ధ శతకాలు సాధించాడు.స్పోర్ట్స్ హెర్నియా ఆపరేషన్‌కు ముందు సూర్య ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు ఆడాడు. ముంబై క్వాలిఫయర్స్ వెళ్లడంలో కీలకపాత్ర పోషించాడు. సూర్య 16 ఇన్నింగ్స్‌లలో 717 పరుగులు చేయగా, ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2012లో %ఖూూ% అరంగేట్రం చేసిన సూర్య 4 సంవత్సరాల పాటు కేకేఆర్ జట్టుకు ఆడాడు. 2018లో ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతూ కీలక ఇన్నింగ్స్‌లు ఆడి పరుగుల వరద పారించాడు. టీమిండియా తలుపు తట్టి టీ20ల్లో నెంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు.

## కన్నప్పకు ఏపిలో టిక్కెట్ల రేట్లు పెంపు




అనేక అవాంతరాలను దాటుకుని మంచు విష్ణు కన్నప్ప సినిమా ఎట్టకేలకు విడుదలకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం అడ్వాన్స్ బుకింగ్స్ సైతం బుధవారం ప్రారంభమయ్యాయి. అయితే ఈ మూవీ టీంకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కన్నప్ప సినిమా టికెట్ రేట్ల పెంపునకు ప్రత్యేక అనుమతిని ఇచ్చింది. దీంతో మల్టీప్లెక్స్ మరియు సింగిల్ స్క్రీన్స్ లో రూ.50 వరకు పెరగనున్నాయి. పది రోజుల పాటు పెరిగిన రేట్లు చలామణిలో ఉండేలా వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. హయ్యర్ క్లాస్ టికెట్లకు మాత్రమే ఈ రేట్ల పెంపు వర్తించ నుంది. కింది క్లాస్ టికెట్ రేట్లు యధాతదంగానే ఉండనున్నాయి. దీంతో ఈ టికెట్ రేట్ల పెంపు అనంతరం సింగిల్ స్క్రీన్లలో టికెట్ ధర ?206.50, మల్టీప్లెక్స్‌లలో ?236 కానున్నాయి. ఈ రేట్ల పెరుగుదల వళ్ల కన్నప్ప మేకర్స్‌కు చాలా ఉపశమనం లభించనుంది. కాగా తెలుగు ఫిల్మ్ చాంబర్ ద్వారా టికెట్ ధరల పెంపు కోసం ఏపీ గవర్నమెంట్ కు మంచు విష్ణు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం స్పందించి రేట్ల పెంపుకు అనుమతినిస్తూ జీవో ఇచ్చింది.

## ఎన్టీఆర్ చేతిలో మురుగ ది లార్డ్ బుక్




యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్ అనే ప్రాజెక్ట్ చేస్తున్న తారక్ బాలీవుడ్ నుంచి వార్ 2 ని విడుదలకు సిద్ధం చేశాడు. ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ కోసం ముంబై నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే తాజాగా ఎన్టీఆర్ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా.. ఆయన చేతిలో ఉన్న ఒక పుస్తకం ప్రస్తుతం సోషల్ మిాడియాలో వైరల్‌గా మారింది.

ఎయిర్‌పోర్ట్ నుంచి తారక్ వెళుతుంటే అతడి చేతిలో ఆనంద్ బాలసుబ్రహ్మణ్యం రచించిన ‘మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్ అనే పుస్తకం కనిపించింది. తారక్ తన తదుపరి చిత్రం త్రివిక్రమ్‌తో చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో రానుండగా.. మురుగన్ కథతో రాబోతుంది. దీంతో ఈ సుబ్రహ్మణ్యుడి గురించి తెలుసుకుంటున్నాడు తారక్. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.




# కెరీర్‌లో కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నా

**కొంతమంది తప్పుడు వ్యక్తులతో ఫ్రెండ్‌షిప్ చేశా**

**యంగ్ బ్యాటర్ పృథ్వీ షా కీలక వ్యాఖ్యలు**




యంగ్ బ్యాటర్ పృథ్వీ షా కెరీర్? ఆరంభంలో అదిరే ఆటతీరుతో ప్రశంసలు అందుకున్నాడు. రాబోయే రోజుల్లో టీమ్‌ఇండియాలో కీలక ఆటగాడిగా మారడం పక్కా అని మాజీలు సైతం అభిప్రాయపడ్డారు. అయితే ఆ తర్వాత పేలవ ప్రదర్శన, ఫిట్‌నెస్ కోల్పోయిన పృథ్వీ ఇబ్బందుల్లో పడ్డాడు. వీటికితోడు క్రమశిక్షణా రాహిత్యంగా వ్యవహరించడంతో పృథ్వీ విమర్శల పాలయ్యాడు.ప్రస్తుతం కౌంటీ, దేశవాళీ మ్యాచ్?ల్లో ఆడుతున్నప్పటికీ పృథ్వీకి టీమ్‌ఇండియాలో చోటు కష్టంగా మారింది. మరోవైపు ఐపీఎల్?లోనూ అన్?సోల్డ్?గా మిగిలిపోవడం, అప్పుడప్పుడు కాంట్రవర్సీల్లో చిక్కుకోవడంతో అతడి కెరీర్ ప్రశ్నార్థకంగా మారింది. ఈ పరిస్థితుల్లో పృథ్వీ తాజాగా ఓ స్పోర్ట్స్ ఛానల్?కు ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఇందులో అతడు కీలక వ్యాఖ్యలు చేశాడు. అలాగే కెరీర్‌లో తాను ఎదుర్కొన్న ఇబ్బందులు, ఆటపై దృష్టిపెట్టకపోవడానికి గల కారణాలను వెల్లడించాడు.‘కెరీర్?లో కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నా. క్రికెట్‌కు తక్కువ సమయం ఇస్తున్నానని అర్థమైంది. అయితే 2023 వరకు నేను రోజులో సగం సమయం మైదానంలోనే ఉండేవాడిని. కానీ, ఆ తర్వాత కొన్ని చెడు విషయాలవైపు వెళ్లాను. కొంతమంది తప్పుడు వ్యక్తులతో ఫ్రెండ్?షిప్ చేశాను. అయికే కెరీర్?లో మనం సక్సెస్ అయినప్పుడు అనేక మంది స్నేహితులు మన దగ్గరకు వస్తారు. నాకూ అదే పరిస్థితి ఎదురై, లైన్ తప్పాను. దీంతో అంతకుముందు రోజులో 8 గంటలు గ్రౌండ్?లో ఉండే నేను, కొత్త పరిచయాల తర్వాత ?4 గంటలే గడిపాను“అలాగే నాకు ఫ్యామిలీ ప్రాబ్లమ్స్ కూడా ఉన్నాయి. మా తాతయ్య చనిపోయారు. ఆయనంటే నాకు ఎంతో ఇష్టం. ఆయన మరణంతో కుంగిపోయాను. ఆ తర్వాత చాలా జరిగాయి. అవన్నీ మీతో షేర్ చేసుకోలేను. నా తప్పిదాలను నేను అంగీకరించా. ఆ పరిస్థితుల్లో మా నాన్న నాకు మద్దతుగా నిలిచారు. కష్ట సమయాల్లో నాకు ధైర్యాన్ని ఇచ్చారు’ అని పృథ్వీ షా వివరించాడు.

# కోచ్ పాత్ర ఇప్పుడెంతో అవసరం..

ఈజీగా గెలవాల్సిన మ్యాచ్ లో భారత్ ఓడిపోవడంపై మాజీ కోచ్ రవి శాస్త్రి అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఆటగాళ్లతో హెడ్ కోచ్ గౌతం గంభీర్ విడివిడిగా మాట్లాడి, వాళ్లలో జవాబుదారి తనాన్ని తీసుకు రావాలని సూచించాడు. నిజానికి అంతగా అంచనాలు లేకుండా ఇంగ్లాండ్ టూర్ కు వెళ్లిన భారత జట్టు తొలి టెస్టులో అదిరే ప్రదర్శననే ఇచ్చింది. జట్టు తరపున ఐదు సెంచరీలు నమోదు కావడంతో ఇండియా రెండు ఇన్నింగ్స్ లోనూ భారీ స్కోరే సాధించింది. అయితే కీలకదశలో కుప్పకూలి పోవడం, క్యాచ్ లు నేలపాలు చేయడంతో చివరకు ఈజీగా గెలవాల్సిన మ్యాచ్ లో పరాజయం పాలైంది. ఈ క్రమంలో పొరపాట్లు చేసిన ఆటగాళ్లతో సమావేశమై, వారిని తిరిగి గాడిలో పెట్టాలని సూచించాడు. ప్రస్తుతం తరుణంలో జట్టు పరిస్థితిని చక్కదిద్దేందుకు కోచింగ్ స్టాఫ్ పాత్ర కీలకమని గుర్తు చేశాడు. కెప్టెన్ గా అరంగేట్రం చేసిన తొలి మ్యాచ్ లోనే కెప్టెన్ శుభమాన్ గిల్ ఆకట్టుకున్నాడని శాస్త్రి తెలిపాడు. తను బ్యాటింగ్ లో ముందుండి సెంచరీ చేసి, తొలి ఇన్నింగ్స్ లో భారీ స్కోరు చేసేందుకు ప్రేరేపించాడని పేర్కొన్నాడు. అయితే ఆటాగాళ్లు క్యాచ్ లు డ్రాప్ చేయడం తన చేతుల్లో లేదని, మొత్తానికి పెట్టుకున్న అంచనాలకు తగినట్లుగా గిల్ రాణించడాని తెలిపాడు. అయితే ఈ మ్యాచ్ లో ఇండియాకు చాలా సానుకూల ఫలితాలు ఉన్నాయని, అయితే ఎక్కడైతే ఆటగాళ్లు గాడి తప్పారో వాళ్లతో విడిగా సమావేశమై పొరపాట్లను సరిదిద్దాలని సూచించాడు. పొరపాట్లు చేసే ఆటగాళ్లపై కాస్త కఠినంగా ఉండాలని సూచించాడు. జట్టులో ప్రతి ఆటగాడికి నిర్దిష్టమైన రోల్ ఉందని, జవాబుదారీ తనంతో ఆడాలని టీమిండియా ప్లేయర్లకు శాస్త్రి సూచించాడు. కొంతమందిపై ఆధారపడితే విజయాలు రావని సూచించాడు. ఇక ఈ మ్యాచ్ లో లోయర్ మిడిల్, లోయర్ ఆర్డర్ వైఫల్యం కావడంతో భారత్ అనుకున్నంత భారీ స్కోరు రెండు ఇన్నింగ్స్ లోనూ చేయలేక పోయింది. అలాగే పలు క్యాచ్ లు నేలపాలు కావడం కూడా శాపంగా మారింది. ముఖ్యంగా యశస్వి జైస్వాల్ ఏకంగా మ్యాచ్ మొత్తం మీద నాలుగు క్యాచ్ లు డ్రాప్ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ పుంజుకుని మ్యాచ్ ను కైవసం చేసుకుంది. రిషభ్ పంత్ కూడా రెండు క్యాచ్ లు జారవిడిచాడు. అలాగే బాగా హైప్ తో జట్టులో చోటు సంపాదించిన సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ తుస్సుమన్నారు. దీంతో రెండోటెస్టుకు ఈ లోపాలను సరిదిద్దుకోవాలని శాస్త్రి సూచిస్తున్నాడు. ఇక తొలి టెస్టు ఓడిపోయిన భారత్.. వచ్చేనెల 2న ఎడ్జ్ బాస్టన్ లో జరిగే రెండో టెస్టులో పుంజుకోవాలని చూస్తోంది. అయితే ఈ టెస్టులో టీమిండియాలో మార్పులు ఉంటాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్ లోనూ ఒకట్రెండు మార్పులు ఉండే అవకాశముంది. తొలి టెస్టు ఓటమితో పేసర్ హర్షిత్ రాణాను జట్టు నుంచి రిలీజ్ చేశారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609